సర్వం సిద్ధం

- పూర్తయిన ఏర్పాట్లు
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

కర్నూలు, నంద్యాల పాత పట్టణం: నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రానికే ఈవీఎంలతో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర పోలీసుల బలగాలు నంద్యాల నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో (మిగతా 2లో)

ఈనాడు
కర్నూలు
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు


పోలింగ్ కేంద్రానికి సిబ్బంది పయనం



- నేడు ఉప ఎన్నిక తీర్పు
- ఓటరు నాడి ఏ పార్టీవైపో
- 2019 ఎన్నికలకు నంద్యాల నాంది అయ్యేనా?



మీ ఓటు దశదిశలా మార్మోగాలి





కర్నూలు


ఓట్ల పండగొచ్చింది... ఓటనే వజ్రాయుధాన్ని వాడే అవకాశమొచ్చింది... ఒక్క క్షణం ఆలోచించి వేసే మీ ఓటు దశదిశలా మార్మోగాల్సిన సమయం ఆసన్నమైంది. నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు బుధవారం తీర్పు ఇవ్వనున్నారు. ఇది 2019కి బాటలు వేయనున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్ర రాజకీయాలను నిర్ణయించే ఎన్నికగా పలువురు అభివర్ణిస్తున్నారు. దీంతో నంద్యాల ఓటరు తీర్పు కీలకంగా మారనుంది. ఇప్పటికే ఇరు ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని అస్త్రాలు ప్రయోగించాయి. అభ్యర్థుల భవితవ్యంపై మీట నొక్కి.. ఈవీఎంలలో తమ నిర్ణయాన్ని బంధించడానికి నేడు ఉదయం 7 గంటల నుంచే నియోజకవర్గ ప్రజలు బారులు తీరనున్నారు. ఇరు పార్టీలు ఎవరికివారు ప్రతి ఒక్కరితో ఓట్లు వేయించేందుకు చేస్తోన్న బలమైన ప్రణాళికలు పోల్ అయ్యే శాతంతో తేటతెల్లమవ్వనున్నాయి.

ఓట్లతోనే 'తల'రాతలు

నంద్యాల ఉప ఎన్నికకు 2,18,858 మంది ఓటరు కార్డులు పొందగా... 2,03,155 మంది ఓటర్లకు స్లిప్పులు(చిట్టీలు) అందాయి. ఇక ఈ ఉప ఎన్నికలో 9,925 మంది కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. యువత ఆచితూచి తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనుంది. మహిళలు, యువ ఓటర్లు అధికంగా ఉన్న నంద్యాల నియోజక వర్గం ఓట్లతో నేతల తలరాతలు మారనున్నాయి. నెల రోజులు ప్రచారాలు.. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడగడం.. ఎరలు.. ప్రలోభాలు ఇలా ఏది చేసినా ఎవరికి ఓటు వేయాలన్న విషయంలో ముందుగానే ఓటర్లు ఒక నిర్ణయానికి వచ్చినట్లు మేధావి వర్గం చెబుతోంది.

ఓటర్లపై సుదీర్ఘ కసరత్తు

నంద్యాల ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెదేపా-వైకాపాలు ఓటర్లపై సుదీర్ఘ కసరత్తు చేశాయి. వర్గాల వారీగా పెద్దపీట వేయడంతోపాటు తటస్థ ఓటర్లకు తాయిలాలు అందించారు. గత ఎన్నికల్లో 'నోటా' ఓట్లు ఎక్కువగా ఉపయోగించిన వార్డుల్లో లోతైన విశ్లేషణలు చేసుకున్నారు. తమ ఓటు బ్యాంక్ అన్న ధీమాతో ఏదైనా పార్టీ డబ్బు పంచలేదు అన్న సమాచారం ఉంటే చాలు.. ఆ వార్డులు, గ్రామాల్లో మరోదఫా నగదు పంపిణీ చేయడానికి ఆసక్తి చూపారు. మంగళవారం ప్రచారానికి అవకాశం లేకపోవడంతో (మిగతా 2లో)



కునుకు పట్టని నేతలు

- ఉత్కంఠలో పార్టీలు

న్యూస్‌టుడే, నంద్యాల: నెల రోజుల పైగా సాగిన ప్రచార పర్వం ముగిసింది. ప్రచారాన్ని అన్ని పార్టీలు ప్రశాంతంగా, చురుగ్గానే చేపట్టినా నేతలకు మాత్రం కునుకు పట్టలేదు. ఓటర్లు తమ తలరాత ఎలా మారుస్తారో ఊహించుకుంటూ, లెక్కలు వేసుకుంటూ, వీధుల వారిగా, కులాలు, మతాల వారిగా ఓట్లను బేరిజూ వేసుకోవడంతో కునుకు పట్టకుండా గడిపారు. ఎవ్వరికి వారు ఓట్లు తమవైపే పడతాయని ధీమాగా ఉన్నా ఎక్కడో లోపల అనుమానంతో ఒకటికి పదిసార్లు లెక్కలు చూసుకోవడంతోనే రేయి తెల్లవారింది. మంగళవారం రాత్రి కూడా ఇదే పరిస్థితి. ఓటర్ల జాబితాను ముందేసుకుని ఎవరికి ఎన్ని ఓట్లు అనేది తిరగేసి చూసుకుంటున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుండగా అభ్యర్థులను ఓట్ల భయం వెన్నాడుతోంది. నెల రోజులు ఆకలెరుగక, నిద్ర లేక ప్రచార అలసటలో ఉన్న నాయకులకు నేడు అసలైన పరీక్ష. దీంతో ఉత్కంఠ నిద్రపట్టనీయడం లేదు. మరోవైపు అనుచర వర్గం బలం, బలహీన ప్రాంతాలను విశ్లేషిస్తున్నారు. తెదేపా, వైకాపా... ఇద్దరికీ ఈ ఎన్నిక జీవన్మరణ సమస్యగా మారింది. 2.18 లక్షల (మిగతా 2లో)





డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న ఎస్పీ గోపినాథ్ జెట్టి

25 కేంద్రాలు తీవ్ర సమస్యాత్మకం

- విహంగ కెమెరాతో నిఘా
- ఎన్నికల యాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, సమాచారం
- ఎస్పీ గోపినాథ్ జెట్టి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల నియోజకవర్గంలో 25 తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎస్పీ గోపినాథ్ జెట్టి పేర్కొన్నారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 255 పోలింగ్ కేంద్రాలను 20 రెవెన్యూ విభాగాలు, 28 పోలీసు సెక్టార్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని రాజకీయ నాయకులతో మాట్లాడి వారికి కూడా భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 25 (మిగతా 2లో)

ప్రచార ఖర్చులు 'తూచ్'

- నిర్ణీత వ్యయంలో సగం కూడా కాలేదట!



నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ చేస్తోన్న 15 మంది అభ్యర్థులు ప్రచార ఖర్చులన్నింటిని తెలిపారు. ఒక్కొక్క అభ్యర్థి రూ. 28 లక్షల వరకు ఖర్చు చేయవచ్చుననే నిబంధనలు ఉండగా, పోటీలో ఉన్న అభ్యర్థులు అందరూ నిర్ణీత మొత్తంలో సగం కూడా ఖర్చు చేయలేదని 'లెక్క' చూపారు. ఎన్నికల సంఘం నియమించిన వ్యయ పరిశీలకుల బృందానికి మూడు రోజులకోసారి అభ్యర్థులు పద్దులు చూపారు. పరిశీలక బృందం కూడా ఈనెల 12, 16, 21 తేదీల్లో తనిఖీలు నిర్వహించింది. ఈనెల 21వ తేదీ సాయంత్రంతో ప్రచార పర్వం ముగియగా అభ్యర్థులు అంతవరకు తాము చేసిన ఖర్చులను నివేదించారు.

పద్దులు ఎలాగున్నాయంటే..

తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి రూ. 6. 49 లక్షలు, వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి రూ. 10,35,356, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్ రూ. 6,60,223, అన్న వైఎస్సార్ పార్టీ అభ్యర్థి మహబూబ్ బాషా రూ. 85,600, బీసీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి అబ్దుల్ సత్తార్ రూ. 10,05,085, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాశి (మిగతా 2లో)

25 కేంద్రాలు తీవ్ర సమస్యాత్మకం

(మొదటిపేజీ తరువాయి) తీవ్ర సమస్యాత్మక కేంద్రాల వద్ద డీఎస్పీ స్థాయి అధికారులను పర్యవేక్షణకు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో డ్రోన్ కెమెరా, 259 బాడీఓన్ కెమెరాలు, 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. నియోజక వర్గంలో స్థానికేతరులు ఉంటే సమాచారం ఇస్తే పరిశీలిస్తామన్నారు. మీడియాకు జిల్లా సర్వోన్నత అధికారి పాస్‌లు మంజూరు చేశారన్నారు. పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తామన్నారు. బయట జిల్లాలవారు ఎవరూ జిల్లాలో ఉండకూడదని, నియోజకవర్గానికి చెందనివారు నంద్యాల నియోజకవర్గంలో ఉండకూడదన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 20 చెక్ పోస్టులతోపాటు మరో 14 చెక్‌పోస్టులు అదనంగా ఏర్పాటు చేసి అందర్నీ పూర్తిగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే 100 నెంబరుకు గాని కమాండ్ సెంట్రల్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తామన్నారు. పోలింగ్ బూత్ దగ్గర వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేసి ఎటువంటి సంఘటనలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట రద్దీ, ప్రదేశాల్లో ఎత్తు ప్రదేశాల నుంచే ఫొటోల రూపంలో చిత్రీకరిస్తూ ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాతో పర్యవేక్షణ ఉంటుందన్నారు.

ఉప ఎన్నికల యాప్

'నంద్యాల బైఎలక్షన్స్ 2017 యాప్'ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, ఉప ఎన్నికలో ఏమైనా సమస్యలు ఉంటే ఫొటోలు, వీడియోలు యాప్ ద్వారా పంపితే సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

- ఈ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రాల సమాచారం, చిరునామా తెలుసుకోవచ్చన్నారు.

అయ్యలూరు, పొన్నాపురం గ్రామాల్లో ..

నంద్యాల గ్రామీణం న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరు, పొన్నాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎస్పీ గోపినాథ్ జెట్టి, ఎన్నికల ప్రత్యేక అధికారి విశాఖ గ్రామీణ ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మలతో కలిసి పరిశీలించారు. అయ్యలూరు గ్రామంలో సోమవారం గ్రామంలోని రెండు వర్గాలవారు దాడులకు పాల్పడటంతో ఇద్దరికి గాయలై నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన అయ్యలూరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్‌ను సందర్శించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలిచ్చారు. అనంతరం గ్రామంలో డ్రోన్ కెమెరా పని తీరును పరిశీలించారు.

కునుకు పట్టని నేతలు

(మొదటిపేజీ తరువాయి) ఓటర్ల మనోగతం తెలుసుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. అభ్యర్థులు ఎవరి అంచనాల్లో వారు ఉండగా, మరోవైపు నంద్యాల ఫలితంపై బెట్టింగులు దేశ సరిహద్దులు దాటాయి. ప్రవాసాంధ్ర భారతీయులు కూడా పలుచోట్ల ఈ ఫలితంపై పందేలు కాచినట్లు సమాచారం. ఇక ఇతర జిల్లాల్లో, ప్రధాన పట్టణాల్లో నంద్యాల ఉప ఎన్నికపైనే రూ. వందల కోట్ల బెట్టింగులు జరుగుతున్నాయి. సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం నంద్యాల ప్రాంతంలోని బంధువులు, స్నేహితులను ఓటర్ల నాడిపై సమాచారం తెలుసుకుని గెలుపు గుర్రాలు ఎవరో వాకబు చేస్తున్నారు.

ప్రచార ఖర్చులు 'తూచ్'

(మొదటిపేజీ తరువాయి) పుల్లయ్య రూ. 3,43,469, సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రాఘవేంద్ర రూ. 10,500, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి రూ. 2,35,400, స్వంతంత్ర్య అభ్యర్థులు నాగనవీన్ రూ. 26 వేలు, రఘునాథరెడ్డి రూ. 27,410, లక్ష్మీకాంతరెడ్డి రూ. 73,081, నరసింహులు రూ. 90,710, బాలసుబ్బయ్య రూ. 33,345, పి. గురువయ్య రూ. 72,260 ఎన్నికల ఖర్చుగా చూపారు. నవతరం పార్టీ అభ్యర్థి రావు సుబ్రమణ్యం లెక్కలు చూపకపోవడంతో తాఖీదులు జారీ చేస్తున్నట్లు అధికారి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

జోగులాంబను దర్శించుకున్న ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి


దర్శనానికి వస్తున్న కర్నూల్ జిల్లా ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ జోగులాంబ ఆలయాలను మంగళవారం కర్నూలు జిల్లా ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ సిబ్బంది చంద్రయ్యచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) అదుపులోకి తీసుకున్నాయి. ఎప్పటికప్పుడు ఎన్నికల తీరు పరిశీలించేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. కమాండ్ కంట్రోల్ రూం నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేశారు.

- తొలుత 238 మంది ఎన్నికల అధికారులను పోలింగ్ నిర్వహణకు సిద్ధం చేశారు. అగ్జలరి పోలింగ్ స్టేషన్ అవశ్యకత ఉందని నంద్యాల పట్టణం, గ్రామాల్లో కలిపి 17 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య 255కు చేరింది. ఓటర్లు మొత్తం 2,18,858 మంది ఉండగా నంద్యాల రూరల్, అర్బన్‌లో కలిపి 1,90,014 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 93,659 కాగా స్త్రీలు 96,3111 ఉన్నారు. ఇలా చూస్తే మహిళా ఓటర్లు నంద్యాల అర్బన్, రూరల్‌లో కలిపి 2,652 మంది పురుషుల కంటే అధికంగా ఉన్నారు. గోస్పాడు మండంలో 28,844 ఓట్లు కాగా పురుషులు 14,198, మహిళలు 14,707 ఉన్నారు. ఈ మండలంలోనూ 588 మంది మహిళా ఓట్లు అధికంగా ఉన్నాయి. 15 వేలకు పైగా ఓటర్లు స్లిప్పులు (చీటీలు) అందని వారు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఉపయోగించి ఓటు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు.

పూర్తయిన ఏర్పాట్లు...

ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరే అవకాశం వృద్ధులను, వికలాంగులు స్వేచ్ఛగా ఓట్లు వేసేలాగా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. మౌలిక సదుపాయాలతో పాటు, ఓటర్లకు తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేశారు. ఓటర్లు రద్దీ ఎక్కువగా వస్తే క్యూ పాటించడానికి ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే విషయంపై అవగాహన కలిగేలా పోలింగ్ కేంద్రం వద్దే భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈవీఎంలతో సంబంధిత అధికారులు ఇప్పటికే కేంద్రాల వద్దకు చేరుకుని వాటిని అమర్చే పనిలో నిమగ్నమయ్యారు. వారికి అక్కడే భోజన వసతి కల్పించారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి పది లేదా పదకొండు మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. జిల్లా అధికారులకు ఈ ఉప ఎన్నికల్లో జోనల్ మెజిస్ట్రేట్ అధికారాలు ఇచ్చారు. సూక్ష్మ పరిశీలకుడిగా కేంద్రస్థాయి ఉద్యోగిని అందుబాటులో ఉంచారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రాఫర్‌ను ఉంచారు.

కట్టుదిట్టమైన....

భారీ బందోబస్తు నడుమ కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా సిద్ధం చేశారు. ఉదయం కేంద్ర బలగాలు వీధుల్లో కవాతు చేశాయి. మంగళవారం రాత్రి పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు, కార్లను ఆపి విస్తృతంగా తనిఖీలు చేశారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బందిని పెంచారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద రాత్రి పెట్రోలింగ్ వాహనాలు మోహరించాయి. 141 కేంద్రాలు అత్యంత సమస్యాత్మకంగా, 74 సమస్యాత్మకంగా, 40 కేంద్రాలు సాధారణంగా పోలీసులు పరిగణించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు 25 పోలింగ్‌బూత్‌లు తీవ్ర సమస్యాత్మకంగా గుర్తించి ఆ కేంద్రాలపై పూర్తిగా నిఘా పెంచారు. ఇప్పటికే రౌడీషీటర్లను 107 సెక్షన్ కింద బైండోవర్ చేశారు. మంగళవారం రాత్రి కూడా నిరంతర గస్తీ నిర్వహించారు.

చలో అలంపూర్ చౌరస్తా

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మద్యం దుకాణాలు, బార్లు మూసివేయటంతో మందుబాబుల కష్టాలు అన్నీఇన్నీ కావు. కర్నూలు మందుబాబులు మద్యం కోసం మంగళవారం సమీప తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ చౌరస్తా బాటపట్టారు. సాయంత్రం నుంచి రాత్రివరకు ర్యాలీ తరహాలో పెద్దఎత్తున వాహనాల్లో వెళ్లటంతో అక్కడి మద్యం దుకాణాలు కిటకిటలాడాయి. జాతీయ రహదారిపైన నున్న దాబాలు సందడిగా మారాయి. పోలీసు సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో ఎక్కడ రహదారి ప్రమాదాలు జరుగుతాయోనని పోలీసు అధికారులు ఆందోళన చెందుతున్నారు.

మద్యం దుకాణం వద్ద కర్నూలు మందుబాబుల రద్దీ



మీ ఓటు దశదిశలా మార్మోగాలి

(మొదటిపేజీ తరువాయి) సామాజిక మాధ్యమాలను ఓట్లు అడగటానికి వీలుగా మలుచుకున్నారు. ఐటీ నిపుణుల బృందం తెదేపాకు వెన్నుదన్నుగా నిలిచి అభివృద్ధిని వెలుగెత్తి చాటుతూ. . అభ్యర్థికి ఓటు వేయాలని వాట్సప్, ఫేస్‌బుక్‌లలో కోరారు. మరోవైపు వైకాపా తరఫున పీకే టీం నిన్నమొన్నటి వరకు సాగిన జగన్ ప్రచారాన్ని చూపిస్తూ అభిమానం గాలం వేసి ఓట్లు అడుగడానికి కేంద్రంగా సామాజిక మాధ్యమాన్ని ఎంచుకున్నారు.

ఓటర్లు ఎటువైపు?

ఇరుపార్టీలు ఓటర్లను ఆకర్షించడానికి చేసిన అభివృద్ధి, చేయనున్న అభివృద్ధిని పదేపదే ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ఇప్పటికే తెదేపా నంద్యాల అభివృద్ధికి రూ. 2 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. పైగా అధికారం ఉన్న పార్టీ కనుక ఒకటిన్నర సంవత్సరంలో ఏదైనా మీకు చేసే అవకాశం మాకే ఉందన్న నినాదంతో ఇన్‌ఛార్జి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పనిచేశారు. దానికి తగ్గట్టుగానే వర్గాల వారీగా నాయకులకు పెద్దపీట వేశారు. ప్రధానంగా అధిక ఓటర్లున్న ముస్లిం సామాజిక వర్గంలో ఫరూక్‌కు ఎమ్మెల్సీ, నౌమాన్‌కు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు. రానున్న రోజుల్లో వర్గాల వారీగా భరోసా ఇచ్చారు. మరోవైపు వైకాపా అధినేత జగన్ సుదీర్ఘంగా 13 రోజులు నంద్యాల పర్యటనలో 2019లో అధికారంలోకి వచ్చేందుకు ఈ ఎన్నికలు నాంది కావాలని పిలుపునిచ్చారు. నంద్యాల అభివృద్ధి నాకొదిలేయండి అంటూ జరగబోయే అభివృద్ధి గురించి ఓటర్ల వద్దకు తీసుకెళ్లారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు వేసే ఓటు ఎటువైపో తెలియాలంటే ఈనెల 28 వరకు వేచి చూడాల్సిందే.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

నంద్యాల నేరవిభాగం న్యూస్‌టుడే: పట్టణంలోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం శ్రీనివాస థియేటర్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి (55) మృతి చెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు వెళ్లి మృత దేహానికి పంచనామా నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

6వ వార్డు కౌన్సిలర్ ప్రచారం..?

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ భీమునిపల్లె వెంకటసుబ్బయ్య మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో వార్డులో ప్రచారం నిర్వహిస్తుండగా ఓ టీవీ ఛానల్ ప్రతినిధులు వీడియో తీశారు. అనంతరం ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో పట్టణంలో ఆ వీడియో హల్‌చల్ చేస్తోంది. పలువురు ఇదే విషయమై చర్చించుకుంటున్నారు.

చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు

కర్నూలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో కర్నూలు నగరంలోని ప్రసన్న మెస్ యజమాని బి. శ్రీనివాసులుకు ఏడాది జైలుశిక్ష, రూ. 5వేల జరిమానా విధిస్తూ అబ్కారీ కోర్టు న్యాయమూర్తి బాలకోటేశ్వరరావు తీర్పుఇచ్చారు. కర్నూలు నగరంలోని రెవెన్యూ కాలనీకి చెందిన రవికుమార్ వద్ద శ్రీనివాసులు 2011 అక్టోబర్ 19న రూ. 3 లక్షల అప్పు తీసుకొన్నారు. అప్పు చెల్లించేందుకు 2014 సెప్టెంబర్ 22న బ్యాంకు చెక్కు ఇచ్చారు. ఆ చెక్కు చెల్లకపోవటంతో రవికుమార్ కోర్టును ఆశ్రయించి కేసు దాఖలు చేశారు. విచారణ తర్వాత నేరం రుజువు కావటంతో కోర్టు జైలుశిక్ష, జరిమానా విధించింది.

బీసీఈ ధ్రువపత్రానికి ఖాజీ ధ్రువీకరణ అవసరం లేదు

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: బీసీఈ కుల ధ్రువపత్రాలు పొందుటకు ప్రభుత్వ ఖాజీ ధ్రువీకరణ (సంతకం) అవసరం లేదని కలెక్టరు ఎస్. సత్యనారాయణ ఉత్తర్వు జారీ చేసినట్లు కర్నూలు జిల్లా గ్రామీణ సేవా ఆర్గనైజేషన్ ఛైర్మన్ ఎం. ఉమర్‌బేగ్ ప్రకటనలో తెలిపారు. పేద ముస్లిం విద్యార్థుల అవస్థలను చూసిన కలెక్టరు కర్నూలు, కల్లూరు తహసీల్దార్లకు ఆర్‌సీడీ 326/2017 ఉత్తర్వును జారీ చేశారన్నారు. మసీదు ముతవల్లి, అధ్యక్షులు, ముస్లిం రిజిస్టర్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ధ్రువీకరిస్తే సరిపోతుందన్నారు. వీఆర్ఓ, ఎంఆర్ఐ విచారణ అనంతరం మీసేవలో బీసీఈ కుల ధ్రువపత్రాలు

న్యాయం జరిగే వరకు పోరాటం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారణమైన వారికి శిక్షపడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని ప్రీతిబాయి న్యాయపోరాట కమిటీ కన్వీనర్ బాలసుందరం పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుటనున్న రెవెన్యూ ఉద్యోగుల భవన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. తల్లిదండ్రుల రెక్కలకష్టంతో వేలకువేల రూపాయలు చెల్లించి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తే వాటి యాజమాన్యాలు చివరకు ఆత్మహత్యలు చేసుకొనేంతగా విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. బిడ్డను పోగొట్టుకున్న వేదనతో తల్లిదండ్రులు, బంధువులు, తోటి విద్యార్థిని పోగొట్టుకున్న బాధతో విద్యార్థి, ప్రజాసంఘాలు ఆందోళనలు చేస్తుంటే రెడ్ల సంఘం నాయకులు వారిని అడ్డుకుని కులం పేరుతో దూషించి రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఆ సంఘం నాయకులు కేవీ సుబ్బారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండు చేశారు. అధికారులకు వినతి పత్రాలు ఇవ్వటానికి రెడ్ల సంఘానికి అనుమతించిన పోలీసులు విద్యార్థి సంఘాలను, బాధిత కుటుంబీకులను ఎందుకు అనుమతించలేదని వారు ప్రశ్నించారు. త్రిసభ్య కమిటీ విచారణపై తమకు నమ్మకం లేదని, ఇందులోకి ప్రజాసంఘాల నుంచి ఒకరిని తీసుకోవాలన్నారు. విచారణ పేరుతో బాలిక తల్లిని తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆమెను ఇంటి వద్దకు వచ్చి విచారించాల్సి ఉండగా విచారణను గోప్యం చేయడం సరికాదన్నారు. బుధవారం నుంచి న్యాయపోరాట కమిటీ పనిచేస్తుందని, రోజుకో పద్ధతిలో ఆందోళనలు చేస్తున్నట్లు చెప్పార. కార్యక్రమంలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, మృతురాలు తల్లి, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ బాలసుందరం

27న నృత్య రూపక పోటీలు

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: సాంస్కృతిక మేళాలో భాగంగా ఈనెల 27న నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, వరకట్నం నిషేధం, అక్షరాస్యత, రక్తదానం, అవయవధానం, బాల్య వివాహాలు, పర్యావరణ పరిరక్షణ, ధూమపానం, మద్యపానం, వాతావరణ కాలుష్యం, అంటరానితనం వంటి అంశాలపై నృత్యరూపకంగా ప్రదర్శించాలన్నారు. ఆసక్తిగలవారు నైస్ కంప్యూటర్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయిలు తక్షణమే చెల్లించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మలమ్మ డిమాండు చేశారు. స్థానిక కేకే భవన్‌లో మంగళవారం కె.భారతి అధ్యక్షతన నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజనం తయారు చేస్తున్నారన్నారు. ప్రతినెలా మొదటి వారంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర అధ్యక్షులు రాముడు, కార్యదర్శి అంజిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో లీలావతి, విజయలక్ష్మి, అక్తర్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

సువర్ణాధ్యాయానికి 'ప్రకాశం'

◆ నేడు ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి ◆ రాష్ట్రంలో ప్రభుత్వ పండగగా అధికారిక నిర్ణయం

టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా వాసి అయినా కర్నూలు జిల్లాతో ఎంతో అనుబంధం కలవారు. జిల్లా నాయకులతో చక్కటి సహవాసం కలవారు. ఈ జిల్లా కేంద్రంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి. ప్రకాశం పంతులు జన్మించింది ప్రకాశంలో జిల్లా టంగుటూరులో అయినా చదువు, ఉద్యోగం, ఉద్యమాలు, పోరాటాలు ఎన్నో చోట్ల చేపట్టినా తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ పదవిని చేపట్టింది మాత్రం కర్నూలులోనే. ఇలా ఎన్నో ఖ్యాతులను గడించిన ఆయన జయంతిని 23వ తేదీన ప్రభుత్వం రాష్ట్రపండగగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, మహానంది



1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం అవతరించినప్పుడు శాసనసభలో కమ్యూనిస్టుల ఆధిక్యత ఉండేది. అందువల్ల ప్రకాశంను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. కేవలం 13 నెలలపాటు అధికారంలో కొనసాగిన ఆయన మంత్రివర్గం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపన (సెప్టెంబర్ 1954), నాగార్జున సాగర్ ప్రారంభం, కృష్ణా బ్యారేజీ (ఇప్పటి ప్రకాశం బ్యారేజీ) నిర్మాణం వంటి అనేక ఘన విజయాల్ని సాధించింది. మద్యపాన నిషేధ కారణంగా 1954 నవంబరు 6న ఆయన ప్రభుత్వం పడిపోయింది. ఆపై జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రకాశం ఒంగోలు నుంచి పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. 1956 నవంబరు 1న విశాలాంధ్ర అవతరణ (ఆంధ్రప్రదేశ్) ఆంధ్ర రాష్ట్ర ఆవతరణతో కర్నూలు రాజధానిగా ఏర్పడి మంత్రివర్గం ఏర్పడినప్పుడు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పదవిని అలంకరించిన ప్రకాశం పంతులు జిల్లా నాయకులకు చక్కటి సహవాసి. ప్రజలకు ఓ ఉద్యమస్ఫూర్తి. జిల్లా చరిత్రలో సువర్ణాధ్యాయానికి తొలి పలుకులు రాసిన వారు టంగుటూరి ప్రకాశం పంతులు.

☞ **జీవిత విశేషాలు:** ఒంగోలులో కరణం ఉద్యోగం చేసుకునే సాధారణ పేద సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో 1872వ సంవత్సరం ఆగస్టు 23వ తేదీన గోపాల కృష్ణయ్య సుబ్బమ్మలకు ప్రకాశం పంతులు జన్మించారు. 1957 మే 20న తన 85వ ఏటా ప్రకాశం హైదరాబాద్‌లో మరణించారు. కాగా ఇతను చిన్నతనంలో అల్లరిగా పేరొందిన ప్రకాశం పంతులు పెద్దవాడిగా అయ్యేకొద్దీ క్రమక్రమంగా ప్రకాశిస్తూ చదువుపై దృష్టి సారించారు. రాజమండ్రిలో చదువుతున్నప్పుడు కందుకూరి వీరేశలింగంతో పరిచయమేర్పడి నాటకాలు వేస్తూ, మెట్రిక్యులేషన్ తప్పారు. తర్వాత ఉత్తీర్ణులై అక్కడే ఎఫ్.ఎ. పూర్తిచేశారు. మద్రాస్‌లో న్యాయశాస్త్రం పట్టా పొంది ప్రాక్టీస్ చేశారు.

◆ 1897లో రాజమండ్రిలో న్యాయవాద వృత్తిని ప్రారంభించిన ప్రకాశానికి అదృష్టం కలిసిరావడం మొదలైంది. ఆయన మున్సిపల్ రాజకీయాల్లో దిగి రాజమండ్రి మున్సిపాలిటీ ఛైర్మన్ అయ్యారు.

◆ 1903లో బారిస్టర్ చదివారు.

◆ 1906లో భారతదేశానికి తిరిగివచ్చి 1907లో మద్రాస్ న్యాయవాద వృత్తిని చేపట్టారు.

◆ 1921లో మహాత్మాగాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించినప్పుడు మద్రాసు నగరంలో తమ వృత్తిని వదిలి ఉద్యమంలో దూకిన న్యాయవాదుల్లో ప్రకాశం మొదటివారు.

◆ 1921లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడై 1934 వరకు కొనసాగారు.

☞ **ఉద్యమం:** రెండు దశాబ్దాల్లో తాను సంపాదించిన రూ.లక్షల సొమ్ము దేశం కోసం ఖర్చు చేశారు.



జిల్లానేతలకు సముచిత స్థానం

◆ 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గంలో జిల్లాకు చెందిన పలువురు నేతలకు సముచిత స్థానాన్ని కల్పించారు. నీలం సంజీవరెడ్డి ఉపముఖ్యమంత్రి కాగా, దామోదరం సంజీవయ్య, తెన్నేటి విశ్వనాథం, సర్దార్ గౌతులచ్చన్న మంత్రులుగా చేశారు. పి.తిమ్మారెడ్డిని స్థానిక పరిపాలన, చీఫ్‌సెక్రటరీగా ఒ.పుల్లారెడ్డిని నియమించారు.

◆ శ్రీబాగ్ ఒప్పందం మేరకు రాయలసీమ నాయకుల అభీష్టానికి అనుగుణంగా కర్నూలు పట్టణం ఆంధ్రరాష్ట్రం రాజధానిగా అయ్యింది. అలాగే ఇతర ముఖ్యనిర్ణయాలలోను జిల్లానాయకుల మనోగతానికి పెద్దపీట వేశారు.

కాంగ్రెస్ ఆదర్శాల్ని ప్రజలకు చాటేందుకు 'స్వరాజ్య' అనే ఆంగ్ల దినపత్రికను 1921 అక్టోబర్ 26న ప్రారంభించారు. ఈ పత్రిక 12 సంవత్సరాలపాటు దక్షిణ భారతంలో బహుళ ప్రజాదరణ పొందింది. స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతు ఇచ్చింది. ఈ పత్రిక ద్వారా ఉద్యమాల విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేవారు. సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా హింసాత్మక సంఘటనలు జరిగాయి. దీంతో పోలీసులు కాల్పులు జరుగా ఒక వ్యక్తి మరణించాడు. ఇందువల్ల కోపోద్రిక్తుడైన ప్రకాశం తన చొక్కా విప్పి 'మేము ముందుకే పోవాలని నిర్ణయించుకున్నాం.. మీకు ధైర్యం ఉంటే ముందు నన్ను కాల్చండి' అని ముందుకు సాగాడు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గారు. అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకే ప్రకాశంకు 'ఆంధ్రకేసరి' అన్న బిరుదు వచ్చింది. అప్పటి నుంచి అందరూ ప్రకాశంను, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని పిలవసాగారు.

◆ 1919లో సంస్కరణలు పనిచేస్తున్న తీరును పరిశీలించేందుకు జాన్ సైమన్ అధ్యక్షతన ఒక చట్టబద్ధమైన కమీషన్ ఏర్పాటు చేసినట్లు బ్రిటిష్ ప్రభుత్వం 1928 నవంబర్ 8న ప్రకటించింది. అన్ని రాజకీయ పార్టీలు కమీషన్‌ను బహిష్కరించాలని నిర్ణయించాయి. ఆంధ్ర మహాసభ కూడా కమీషన్‌ను తిరుపతి, కర్నూలు, విజయవాడ, ఏలూరు, శ్రీకాకుళం, పురపాలక సంఘాలు సైమన్ కమీషన్‌ను బహిష్కరించాలని తీర్మానించాయి.

◆ **ధీశాలికి అరుదైన గౌరవం:** టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సాధనలో ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించడం, అందుకోసం కృషిచేయడం, ఆంధ్రప్రదేశ్ తొలిముఖ్యమంత్రిగా పనిచేయడం వంటి వాటిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్రపండగగా చేయడానికి నిర్ణయించడం పట్ల యావత్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తోంది.

ఐడీసీలో అయోమయం

◆ తెగని బదిలీల పంచాయితీ ◆ మూడునెలల్లో ముగ్గురు ఈఈల మార్పు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐడీసీ) ఛైర్మన్ కేఈ ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కర్నూలు జిల్లాలో ఇంజినీర్ల నియామకం అయోమయానికి గురిచేస్తోంది. ఎప్పుడు ఏ ఇంజినీరు విధులు నిర్వహిస్తున్నారో ఎవరు బదిలీ అవుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంటోంది. ఐడీసీ ఛైర్మన్ ప్రాతినిధ్యం వహించే జిల్లాలో సమర్థులైన అధికారుల నియామకంతోపాటు.. ఎత్తిపోతల పథకాల ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల చేసి అన్నదాతకు అండగా నిలవాల్సి ఉంది. కానీ జిల్లాలో ఆ ఊసే కనబడటం లేదు. ఈ ఏడాది ఎంత ఆయకట్టుకు నీరు ఇచ్చేది.. ఎంతకాలం నీరు విడుదల చేసే గణాంకాలు అధికారుల వద్ద లేవు. దీనికితోడు ఈ మూడునెలల వ్యవధిలో ముగ్గురు ఈఈలు బదిలీలకావడం మరింత తికమకకు గురిచేస్తోంది. జిల్లాలో 62 ఎత్తిపోతల పథకాలకు ఈఈ, ఒక డీఈఈ, ముగ్గురు ఏఈఈలు విధులు నిర్వహిస్తున్నారు. ఇంజినీర్ల కొరతతో పథకాల నిర్వహణ కష్టంగా ఉంటోంది. ఈఈగా ఇటీవల కడప జిల్లా నుంచి కె.శివకుమార్ సురేంద్ర గౌడు బాధ్యతలు తీసుకున్నారు. కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులు, అధికారులకు ప్రభుత్వం పదవీవిరమణ వయస్సును 58 నుంచి 60 ఏళ్లకు పొడిగించడంతో కడప జిల్లాలో పదవీవిరమణ చేసిన శివకుమార్‌ను కర్నూలు ఈఈగా బదిలీ చేశారు. ఈయనకు ముందు రాజమండ్రి నుంచి పూర్ణచంద్రరావును ఇక్కడకు బదిలీ చేశారు. ఆయన 15 రోజులపాటు విధులు నిర్వహించారు. అంతకుముందు ఈఈగా విధులు నిర్వహిస్తున్న రెడ్డిశంకర్ గుంటూరు జిల్లాకు బదిలీ కాగా నందికొట్కూరు డీఈఈ తిమ్మన్నకు ఈఈగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈయన జులైలో పదవీవిరమణ చేయడంతోనే పూర్ణచంద్రరావు విధుల్లో చేరి 15 రోజులకే ఇక్కడి నుంచి నిష్క్రమించారు. గతనెలలో నందికొట్కూరు డీఈఈగా పదవీ విరమన చేసిన తిమ్మన్నకు తిరిగి పోస్టింగ్ ఇవ్వనున్నారు.



కర్నూలులోని ఐడీసీ ఈఈ కార్యాలయం

వీఆర్‌ఏల డిమాండ్లు పరిష్కరించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం తరహాలో ఇక్కడా గ్రామ రెవెన్యూ సహాయకులకు (వీఆర్ఏ) రూ.10,500 వేతనం, డీఏ రూ.200 ఇవ్వాలని వీఆర్‌ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.మధుకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కల్లూరు తహసీల్దారు కార్యాలయంలో కల్లూరు మండల అధ్యక్షులు రాముడు అధ్యక్షతన వీఆర్‌ఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో 2,783 మంది వీఆర్‌ఏలు ఉన్నారని, పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన వీఆర్‌ఏలకు 75 శాతం పదోన్నతులు కల్పించాలని, నామినీ వీఆర్‌ఏలను రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలోని ధర్నా చౌక్‌వద్ద ఈనెల 24 నుంచి వచ్చేనెల 5 వరకు ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈనెల 24న అనంతపురం జిల్లా, 25న కర్నూలు వీఆర్‌ఏలు ధర్నా చేయాల్సి ఉందన్నారు. మండల కార్యదర్శి మద్దిలేటి, కోశాధికారి వెంకటేష్‌లు, వివిధ గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టి.మధుకృష్ణ

శ్రీశైలం

వర్షానికి కూలిపోయిన మట్టిమిద్దె

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురం దళితకాలనీలో డమాల పాములేటి హుస్సేనమ్మ దంపతులకు చెందిన మట్టిమిద్దె మంగళవారం కూలిపోయింది. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టిమిద్దె దంతెలు విరిగిపోయి పడిపోయింది. దీంతో ఆ కుటుంబానికి ఆర్థికంగా సుమారు రూ.1.50 లక్షకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పగలు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఇల్లు కూలిపోయిందని చెప్పారు.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 50, జొన్నలు 27, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగ: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** ఆనందో బ్రహ్మ

కూరగాయల ధరలు

(మంగళవారం, కిలో రూ.లలో):

టమోటా 50, పచ్చిమిర్చి 30, వంకాయ 30, బెండకాయ 30, ఉల్లిగడ్డ 35, క్యారెట్ 50, బీట్‌రూట్ 30, చౌళకాయ 30, కాలిఫ్లవర్ 40, బీన్స్ 80, బీరకాయ 40, కాకరకాయ 30, నిమ్మకాయలు వంద 200, అల్లం 40, చిక్కుడు 40, ముల్లంగి 40, దొండకాయ 30, బంగాళదుంప 30

మాంసం ధరలు (కిలో రూ.లలో)

కోడిమాంసం 160, తోలుతీసిన కోడి మాంసం 180, పొట్టేలు మాంసం 440, చేపలు 120, కోడిగుడ్లు వంద రూ. 410

పోలీసుల నంబర్లు

సుప్రజ- డీఎస్పీ-	94407 95566
కృష్ణయ్య- సీఐ-	94407 95556
వెంకటసుబ్బయ్య- ఎస్సై-	99122 13227
లోకేష్ కుమార్- ఎస్సై-	94407 95557
అత్యవసర ఫోన్ నంబరు:	100

పీవీఆర్కే ప్రసాద్‌కు నివాళి

వెలుగోడు, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు వ్యవస్థాపకుడు పీవీఆర్కే ప్రసాద్ మృతికి స్థానిక సమరసత సేవాసంఘం సభ్యులు మంగళవారం నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండల కన్వీనర్ బీవీ సత్యనారాయణ ఆయన చేసిన సేవలను వివరించారు. ఆయన మృతి తీరనిలోటుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జయచంద్రగౌడు, రాంప్రసాద్, పుల్లయ్య, జ్యోత్స్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులకు రక్ష

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఒకే టీకాతో తట్టు, రూబెల్లా రెండు వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించుకోవచ్చునని వైద్యాధికారి నటరాజు, కాంతరావునాయక్‌లు అన్నారు. మంగళవారం రాఘవేంద్ర పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈ టీకా వేయటం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం సుమారు 500 మంది పిల్లలకు ఈ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడుపులో పండు.. పురిటిలో పుండు!

★ తల్లిగర్భంలో శిశువుల మరణాలు
★ అత్యవసర ప్రసవానికి అగచాట్లు
★ గైనకాలజిస్ట్ లేక గర్భిణీలకు నరకం
★ అంబులెన్సు మంజూరుకు ఎదురుచూపులు



సున్నిపెంట: ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాల



నవమాసాలు అమ్మకడుపులో ఉన్న శిశువు భూమిపై పడకముందే కన్నుమూయాల్సివస్తోంది. మరికొందరు తల్లులు ప్రసవం అంటేనే నరకం చూడాల్సివస్తోంది. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షితమైన ప్రసవం భరోసా అంతంత మాత్రమే ఉంటోంది. మండలంలో గడచిన ఏడాదిలో గర్భిణుల వేదనలు ఆవేదన కలిగిస్తున్న వైనంపై ఈనాడు టాస్క్‌ఫోర్స్ కథనం.

- న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం, సున్నిపెంట సర్కిల్

మండలంలో శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాలు ఉన్నాయి. ఈ మూడు గ్రామాలకు కలిపి శ్రీశైలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సున్నిపెంట ప్రాజెక్టు వైద్యశాల వైద్య సేవలను అందిస్తున్నాయి. జిల్లా శివారు ప్రాంతమైన శ్రీశైలం మండల పరిధిలో గర్భిణులు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కొరవడుతోంది. పైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షితమైన ప్రసవాలు ఏ విధంగా జరుగుతున్నాయో స్థానికులను చైతన్యవంతం చేయడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంటుందన్న ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్ల నుంచి వైద్యాధికారి వరకు అంతా కలసికట్టుగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం కనిపిస్తోంది. మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పౌష్టికాహారంగా రోజూ మధ్యాహ్న భోజనంతో పాటు గుడ్డు, పాలు అందిస్తున్నారు. ఒక వైపు పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ప్రసవ సమయానికి తల్లి గర్భంలోనే శిశువులు మరణిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.

తల్లిగర్భంలోనే మరణం

మండల పరిధిలో ఈ ఏడాది జనవరి నెల నుంచి ఆగస్టు నెల వరకు 5 మంది శిశువులు తల్లిగర్భంలోనే చనిపోయారు. ఇందులో బాధితులంతా శ్రీశైలం, సున్నిపెంట గ్రామాలకు చెందిన వారే. గర్భిణీకి పురిటి నొప్పులు రాగానే సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు. కొన్ని గంటలు వేచి ఉన్న తర్వాత గర్భిణి కడుపులోని శిశువులు మరణించినట్లు ధ్రువీకరించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతోంది. అంచనా తేదీగా గర్భిణులు 10 రోజుల ముందుగానే శిశువులకు జన్మనిస్తారని వైద్యులు నిర్ధారిస్తారు. కానీ తీరా ప్రసవం అవుతుందన్న సమయానికి కడుపులోనే శిశువులు కన్నుమూస్తుండడం తీరని వేదనను కలిగిస్తోంది. గైనకాలజిస్ట్ వైద్యురాలు అందుబాటులో లేకపోవడం వల్ల చనిపోయిన శిశువును కడుపులో పెట్టుకొని గర్భిణులు గంటల తరబడి నరకం అనుభవించిన రోజులు మండలంలో ఉన్నాయి. ప్రత్యేక వైద్యురాలు లేని కారణంగా ఎం.బి.బి.ఎస్. వైద్యులు గర్భిణీ కడుపులో చనిపోయిన శిశువును తొలగించడానికి వెనుకాడుతున్న పరిస్థితులు ఉన్నాయి. కొన్నిసార్లు కడుపులో చనిపోయిన శిశువును తొలగించుకోవడానికి మార్కాపురం ప్రాంతాలకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఈ సమయంలో తల్లి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. గర్భిణులు ఇంతగా అవస్థలు పడుతున్నప్పటికీ వారి యోగక్షేమాలు ఎవ్వరికీ పట్టడం లేదు.

అత్యవసర ప్రసవానికి దూరం వెళ్లాల్సిందే

మండలంలో గర్భిణులకు అత్యవసర ప్రసవం అంటే భరోసా లేకుండా పోతోంది. సున్నిపెంట ప్రాజెక్టు వైద్యశాలలో శస్త్రచికిత్సకు అవసరమైన థియేటర్ వంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ అత్యవసర ప్రసవం కోసం 80 కి.మీ.ల దూరంలోని మార్కాపురం, 200 కి.మీల దూరంలోని కర్నూలు ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోంది. గడచిన జనవరి నెల నుంచి ఇప్పటివరకు 121 మంది గర్భిణులు ప్రాజెక్టు వైద్యశాలలో ప్రసవించారు. వీరు కాకుండా 32 మంది గర్భిణులను అత్యవసర ప్రసవం నిమిత్తం మార్కాపురం, ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలలో గత కొన్నేళ్ల నుంచి గైనకాలజిస్ట్ వైద్యురాలు లేకపోవడంతో ప్రధాన సమస్యగా మారింది. కనీసం డిప్యుటేషన్ తరహాలోనైనా సదరు వైద్యురాలి పోస్టును నియమిస్తే ప్రయోజనం ఉండనుంది. కొత్తగా గైనకాలజిస్ట్ నియమించడానికి ప్రకటన జారీ చేసినా జిల్లా శివారు ప్రాంతం కావడంతో ఎవ్వరూ ఇక్కడ విధులు నిర్వర్తించడానికి ఆసక్తి చూపనట్లు తెలుస్తోంది.

అంబులెన్స్ లేక ఇబ్బందులు

అత్యవసర ప్రసవం కోసం శ్రీశైలం, సున్నిపెంట నుంచి మార్కాపురం వెళ్లే గర్భిణులు అంబులెన్స్ లేకపోవడం వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. 108 అంబులెన్స్‌లో గర్భిణులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే జిల్లా దాటి వెళ్లాల్సివస్తుండడంతో ఇబ్బందిగా ఉంటోంది. ప్రకాశం జిల్లా దోర్నాల 108 అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకుంటేనే కొంతలో కొంత సమస్య తీరుతుందని బాధితులు చెబుతున్నారు. గతంలో అత్యవసర ప్రసవం నిమిత్తం సున్నిపెంట నుంచి దోర్నాల వైపు తీసుకెళ్లిన గర్భిణులు 108 అంబులెన్స్ వాహనంలోనే మార్గమధ్యలో ప్రసవించిన సంఘటనలు ఉన్నాయి. సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రి తరపున అదనంగా మరో అంబులెన్స్ అవసరం ఉందని తెలుస్తోంది.

శిశుమరణాలపై విచారణ జరిపిస్తాం

-రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, శ్రీశైలం

మండలంలో 5 శిశుమరణాలు జరిగినట్లు నా దృష్టికి రాలేదు. ఎక్కడెక్కడ జరిగాయో విచారణ జరిపి చర్యలు తీసుకుంటాను. రోజూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పౌష్టికాహారంగా మధ్యాహ్నం భోజనం, గుడ్డు, పాలు అందజేస్తున్నాం. పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల నుంచి సరిగ్గా అందజేయకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

గైనకాలజిస్ట్, అంబులెన్స్ అవసరం

- ఎం.శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి, శ్రీశైలం

సున్నిపెంట ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు చేయడానికి మా వంతు చర్యలు తీసుకొంటున్నాం. అత్యవసరంగా ప్రసవాలు చేయాల్సి వచ్చినప్పుడు గైనకాలజిస్ట్ వైద్యురాలు లేకపోవడం వల్ల ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. ఈ పోస్టు భర్తీ అయితే గర్భిణులకు మరింత భరోసా ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ఒక అంబులెన్స్‌ను బాధితులకు అందుబాటులో ఉంచుతున్నాం. అదనంగా మరో అంబులెన్స్ అవసరమని ప్రభుత్వం, ఐటీడీఏకు ప్రతిపాదన పంపాం.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

శింగవరం(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ నాయకుడు రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఆ పార్టీ చేపట్టిన జీపుజాత కార్యక్రమం బండి ఆత్మకూరు మండలంలోని శింగవరం, పార్నపల్లె, జీసీపాలెం, లింగాపురం, ఈర్నపాడు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి కూలీలకు సక్రమంగా డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం కావడంతో వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. పెద్దనోట్ల రద్దు ప్రభావంతో బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించడానికి ఆగస్టు 15 నుంచి ప్రారంభించిన జీపుజాత వచ్చే నెల 5వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.



శింగవరం చేరుకున్న జీపు జాత

అంగన్‌వాడీ పాల ప్యాకెట్లలో పురుగులు

★ దుర్వాసనకు కేంద్రం బయటే విద్యార్థులు



పురుగులు పట్టిన పాల ప్యాకెట్లు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్న అమృత హస్తం పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. గర్భిణులకు సరఫరా చేసేందుకు కేటాయించిన పాలప్యాకెట్లు ఉంచిన డబ్బాలకు పురుగులు పడుతున్నాయి. చీమలు కొరకటం ద్వారా లీకైన పాల ప్యాకెట్లలో వందల సంఖ్యలో తెలుపు రంగులోని పురుగులు పట్టాయి. ఈ చిత్రంలో అగుపిస్తున్న పాల ప్యాకెట్లు పట్టణంలోని సెంట్రల్ పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి చెందినవి. పాల ప్యాకెట్లు ఉంచిన డబ్బాతో పాటు ప్యాకెట్లలో పురుగులు ప్రత్యక్షమయ్యాయి. ఈ ప్యాకెట్లలోని పాలు రంగు మారి పురుగులకు ఆవాసమయ్యాయి. ఈ పాలను గర్భిణులు తీసుకెళ్లటం లేదు. దీంతో సిబ్బంది ప్యాకెట్లను చెత్త కుండీలో వేస్తున్నారు. చెత్తకుండీ వద్ద కుక్కలు చేరి అపరిశుభ్రం చేస్తున్నాయి. పాల ప్యాకెట్ల నుంచి వచ్చే దుర్గంధానికి కేంద్రంలోని చిన్నారులు కేంద్రం బయటే కూర్చుంటున్నారు.



పాల ప్యాకెట్ల వద్ద శునకం

శ్రీశైలం

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో కమలాకర్ అన్నారు. ముసలిమడుగు, వీరాపురం గ్రామాల్లో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన అన్ని గ్రామాలు ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపికయ్యాయని, అర్హులైన వారందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

ప్రమాదకరంగా పైపులైను

సమస్య: నగర పంచాయతికి వెళ్లే ప్రధాన మార్గం నుంచి బ్రాహ్మణవీధికి వెళ్లే దారిలో ఉంది. రహదారికి అడ్డంగా పైపులైను వేశారు. పైపును దాటేందుకు కాంక్రీటు వేశారు. కాంక్రీటు వేసిన ప్రదేశం ఎత్తుగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లటానికి ఇబ్బందిగా ఉంది. వాహనాల అడుగు భాగం దెబ్బతింటున్నాయి. ఇబ్బంది లేకుండా చూడాలి.

-సలాం, స్థానికుడు.



సమాధానం: సమస్యను పరిష్కరిస్తాం. **-రమేష్ బాబు, కమిషనరు**

గడువు: వారంరోజులు

భయపెడుతున్న నియంత్రిక

సమస్య: కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద ఉన్న నియంత్రిక చుట్టూ ముళ్లకంప పెరిగింది. నియంత్రికకు సమానంగా ఎత్తు పెరగటం వల్ల మూసుకుపోయింది. నియంత్రిక పక్కనే చెత్తకుండీ ఉండటం వల్ల చెత్త వేసేందుకు ప్రజలు వెళ్తున్నారు. మొక్కల వల్ల విద్యుదాఘాతం జరిగే అవకాశం ఉంది. **-నారాయణ, స్థానికుడు.**

సమాధానం: ముళ్లకంప తొలగిస్తాం. **-రమేష్, ట్రాన్స్‌కో ఏఈ**

గడువు: నాలుగు రోజులు





పాటలు పాడుతున్న అంధులు

అలరించిన గానకచేరీ

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలోని లిటిల్ ఏంజిల్ పాఠశాల ఆవరణలో మంగళవారం అంధులు నిర్వహించిన గానకచేరీ అలరించింది. ఈ సందర్భంగా అంధులు స్వయంగా వాయిద్యాలు వాయిస్తూ, పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ క్రమంలోనే నిర్వాహకులు శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని గూడూరులో జ్ఞాననేత్ర స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశామని, ఈ సంస్థలో 60 మంది అంధులు ఉన్నారన్నారు. దాని నిర్వహణ కోసం ఇలా పాఠశాలల్లో గానకచేరీలు నిర్వహించి విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఇమ్మానియేలు, అంధులు శ్రీనివాసులు, మాధవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిత్రం పంపు.. పరిష్కారం పొందు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను చిత్రించి ఈనాడు వాట్సప్‌కు పంపించవచ్చు. ప్రజల నుంచి వాట్సప్ ద్వారా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ఈనాడు చొరవ చూపుతుంది. నిధులతో సంబంధం లేకుండా కార్మికులతో పూర్తయ్యే పనులను త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. వీధి దీపాలు, మురుగు కాల్వ పరిశుభ్రం, లీకేజీలు, చేతిపంపులు, వాల్వ్‌ల మరమ్మతులు, వ్యర్థాల తొలగింపు వంటి సమస్యలను వాట్సప్ నంబరు 90149 09024కు పంపుతున్నారు. మీరు మీ సమస్యను చిత్రించి పరిష్కారం పొందవచ్చు.

వాట్సప్‌తో

సమస్యలకు పెడదాం చెక్

ఆదమరిస్తే గుంతలోకే..



సమస్య: ఇందిరానగర్‌లోకి వెళ్లే మార్గంలో వాల్వ్ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. ఇంత వరకు పూడ్చలేదు. గుంత రహదారి పక్కగా ఉండటం వల్ల అందులోపడే ప్రమాదం ఉంది. చిన్న పిల్లలు ఇదే ప్రదేశంలో ఆటలాడుకుంటున్నారు. గుంతను పూడ్చివేయాలి.

-రమణ, స్థానికుడు.

సమాధానం: సిబ్బందికి సూచించి గుంత పూడ్చివేయిస్తాం.

-రమేష్‌బాబు, కమిషనరు.

గడువు: రెండు రోజులు

రహదారికి అడ్డంగా వ్యర్థాలు



సమస్య: తిక్కయ్యస్వామి దర్గా నుంచి పోస్టాఫీసుకు వెళ్లే మార్గంలో దర్జీ దుకాణాల పక్కగా కాలువపై చెత్తాచెదారం తొలగించి రహదారిపై వేశారు. వ్యర్థాలు తొలగించి నాలుగు రోజులైనా అలాగే ఉంది. కాల్వలో నుంచి తొలగించిన వ్యర్థాలు మళ్లీ అందులోకే వెళ్తున్నాయి. చెత్తాచెదారం తొలగించాలి. **-షేక్ అహమ్మద్, స్థానికుడు**

సమాధానం: చెత్తాచెదారం తొలగిస్తాం. **-భాస్కర్, మేస్త్రీ**

గడువు: రెండు రోజులు.

పల్లె కబుర్లు

బి.కోడూరు: గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న తాగునీటి బోరు మరమ్మతులకు గురైందని గ్రామస్థులు తెలిపారు. బోరు పనిచేయక నెలలు గడుస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా స్పందించి బోరును బాగు చేయించాలని కోరుతున్నారు.

శింగవరం: గ్రామంలోని చర్చి సమీపంలో పైపులైను లీకై నీరు వృధాగా పోతోందని గ్రామస్థులు తెలిపారు. పైపులు పగిలి రెండు వారాలు కావస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు చర్యలు చేపట్టి పైపులైను లీకేజిని అరికట్టాలని చూడాలని వారంటున్నారు. **-న్యూస్‌టుడే, బండి ఆత్మకూరు**

మోటార్ల మొరాయింపు.. నీటికి సతాయింపు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో నీటి సమస్య తీవ్రమైంది. నగర పంచాయతీకి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీళ్లు సరఫరా అవుతున్నాయి. వీబీఆర్‌లో నీటిని పంపింగు చేసే విద్యుత్తు మోటారు మరమ్మతులకు గురవటంతో నీటి సరఫరా నిలిచిపోయింది. వారం రోజులుగా పట్టణంలోని పలు కాలనీలకు నీరు సరఫరా కావడంలేదు. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విఫలమయ్యారు.

వారం రోజులుగా అధికమైన సమస్య

వీబీఆర్ నీరే దిక్కు

నగర పంచాయతీకి నీటి వనరులు సమృద్ధిగా లేవు. భూగర్భ బోర్లు, విద్యుత్తు మోటార్లే ప్రధాన వనరులుగా ఉన్నాయి. వీటి నుంచి వచ్చే నీళ్లు పురవాసులకు సరిపోవటం లేదు. వీబీఆర్ నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ పథకం ద్వారా నగర పంచాయతీకి నీళ్లు కేటాయిస్తున్నారు. రోజూ 12 లక్షల లీటర్ల నీళ్లు పట్టణవాసులకు అందిస్తున్నారు. వీబీఆర్ నీటిని శ్రీశైలం రస్తా, సంతమార్కెట్, పాత బస్టాండు, మార్కెట్‌యార్డు, లక్ష్మీనగర్, గరీబ్‌నగర్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు ఎక్కిస్తున్నారు. ఈ ట్యాంకుల ద్వారా కుళాయిలకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళల్లో కార్మికులు ట్యాంకులను నింపుకుని ఉదయం వేళల్లో ప్రజలకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. వర్షాలు సక్రమంగా కురవకపోవటంతో భూగర్భ మోటార్లలో ఇంకా నీటి మట్టం పెరగలేదు.

మోటార్ల మరమ్మతులతో..

వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఆత్మకూరుకు నీటిని పంపింగు చేసే మోటారు మరమ్మతులకు గురయ్యాయి. రిజర్వాయర్ వద్ద 65 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్లు అయిదు ఉన్నాయి. ఆ అయిదు పని చేస్తేనే పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు నీళ్లు సరఫరా అవుతాయి. వాటిలో ఒకటి వారంరోజుల క్రితం పాడైంది. పైగా మోటార్లకు విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ పని చేయలేదు. దీంతో నీటి సరఫరా నిలిచిపోయింది.

వీబీఆర్ మోటారు మరమ్మతుల్లో ఆలస్యం



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చేతిపంపులు, ట్యాంకర్ల నీరే గతి

వీబీఆర్ నుంచి సరిపడా నీళ్లు సరఫరా కాకపోవటంతో పట్టణంలో నీటి సమస్య తీవ్రమయింది. వీబీఆర్ నీళ్ల సరఫరా ట్యాంకులు ఉన్న కాలనీల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తపేట, ఇస్లాంపేట, అగ్నిమాపక కార్యాలయం, పాత బస్టాండు, గరీబ్‌నగర్, ఏకలవ్యనగర్, సాయిబాబానగర్, ఇందిరానగర్, అర్బన్‌కాలనీల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌యార్డు ఎదురుగా ఉన్న కుళాయిలకు నీళ్లు రావటం లేదు. ఈ కుళాయిల నుంచి ఇందిరానగర్, చెక్‌పోస్టు ఠాణా, గరీబ్‌నగర్ ప్రజలు నీళ్లు తీసుకెళ్తున్నారు. కొత్తపేట, ఇస్లాంపేటలకు చెందిన ప్రజలు చేతిపంపులను ఆశ్రయించటం, ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసుకుంటున్నారు. వెంగళరెడ్డినగర్‌లో మినీ ట్యాంకునకు నీళ్లు రాకపోవటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ నివాస ప్రాంతాలకు దూరంగా సైకిళ్లు, ఆటోలపై వెళ్లి నీళ్లు మోసుకోవాల్సిన దుస్థితి.

దూర ప్రాంతానికి వెళ్తున్నాం -శ్రీనివాసులు, ఏకలవ్యనగర్



కుళాయిలకు నీళ్లు రావటం లేదు. ఏకలవ్యనగర్ నుంచి చెక్‌పోస్టు ఠాణా వద్దకు వెళ్లి నీళ్లు మోసుకుంటున్నాం. కాలనీలో ఉన్న చేతిపంపు పని చేయటం లేదు. పురుషులు సైకిళ్లపై వెళ్లి నీళ్లు తెచ్చుకొంటున్నారు. మహిళలు, ఇంట్లో మగవారు లేని వృద్ధులు అవస్థలు పడుతున్నారు. మరికొంత మంది ట్యాంకర్ల ద్వారా నీళ్లు కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసుకోలేని వారు చేతిపంపులను ఆశ్రయిస్తున్నారు.

అధికారులు స్పందించటం లేదు -గౌస్, ఇస్లాంపేట.



వారం రోజులుగా నీళ్లు రావటం లేదు. నీటి సమస్య ఉందని పురపాలక కార్యాలయం వద్దకు వెళ్లి ఫిర్యాదు చేసినా స్పందించటం లేదు. కుళాయిలకు నీళ్లు రాకపోవటంతో అవస్థలు పడుతున్నాం. వాటర్‌వర్క్‌ర్స్ కార్మికులను అడిగినా సమాధానం చెప్పటం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటి సమస్యను తీర్చాలి.

నీటి సమస్యను పరిష్కరిస్తాం -రమేష్‌బాబు, కమిషనరు



ఆత్మకూరుకు వెలుగోడు నుంచి వచ్చే నీళ్లు తగ్గిపోయాయి. దీంతో పలు కాలనీల్లో నీటి సమస్య తలెత్తుతోంది.

వీబీఆర్ మోటార్లలో ఒకటి మరమ్మతులకు గురికావటం, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటం జరిగింది. ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించాం. మరమ్మతులు పూర్తయిన వెంటనే నీటిని సరఫరా చేస్తాం.

జలాశయంలో నీటిమట్టం 782 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో మంగళవారం నీటిమట్టం 782 అడుగుల వద్ద నిల్వ సామర్థ్యం 21.1290 టీయంసీలుగా ఉంది. 24 గంటల వ్యవధిలో జలాశయంలో 46 కూసెక్కుల నీరు ఆవిరైంది. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి ఇంకా నీటి ప్రవాహం ఏర్పడలేదు. స్థానికంగా ఉష్ణోగ్రతలు గరిష్టంగా 31, కనిష్టంగా 22 డిగ్రీలుగా నమోదయ్యాయి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్యాంకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

★ యునైటెడ్ ఫోరం ప్రతినిధులు



ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం : మాట్లాడుతున్న యూఎఫ్‌బీయూ జోనల్ ఉప కార్యదర్శి మౌలాలి

గాయత్రీ ఎస్టేట్ : మాట్లాడుతున్న యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ నాగరాజు





గాయత్రీ ఎస్టేట్ : పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

కర్నూలు జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల ప్రతినిధులు హెచ్చరించారు. బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా మంగళవారం చేపట్టిన సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా బ్యాంకులను బంద్ చేశారు. జిల్లా కేంద్రంలోని గాయత్రీ ఎస్టేట్‌లోని ఎస్‌బీఐ, పార్కురోడ్‌లోని ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన చేట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా బ్యాంక్‌ల్లో రూ.8 లక్షల కోట్ల తిరిగిరాని అప్పులు ఉన్నాయని, వీటిని మాఫీ చేయడం కోసమే ప్రభుత్వం ఈ కుట్రపన్నుతోందన్నారు. బడాబాబులను, కార్పొరేట్ శక్తుల రుణాలమాఫీ కోసం తెస్తున్న చట్టాన్ని అడ్డుకుంటామని, బ్యాంకుల విలీనాల ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగాన్ని రక్షించుకోవడం కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. గాయత్రీ ఎస్టేట్‌లో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ కన్వీనర్ నాగరాజు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో ఏఐబీఈఏ, ఎన్‌సీబీఈ, ఏఐబీఓసీ, ఏఐబీఓఏ ప్రతినిధులు రోజారమణి, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, రమణ, విశ్వనాథ్, విజయ్, ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం వద్ద యూఎఫ్‌బీయూ జోనల్ కార్యదర్శి శివకుమార్ అధ్యక్షతన జరిగిన నిరసనలో డిప్యూటీ జోనల్ కార్యదర్శి మౌలాలి, సహాయ జోనల్ కార్యదర్శి ఎల్లయ్య, ప్రతినిధులు దుర్గాప్రసాద్, రాఘవేంద్రప్రసాద్, సత్యమూర్తి, శివభాస్కర్, బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. గడివేముల మండలంలో అత్యధికంగా 42.8 మి.మీ వర్షం కురిసింది. పాణ్యం 36.4, వెలుగోడు 35, బండిఆత్మకూరు 25.4, కోసిగి 225.2, మహానంది 24.6, ఎమ్మిగనూరు 22.4, పెద్దకడబూరు 22.2, బేతంచర్ల 22, నందవరం 21, వెల్దుర్తి 20.8, ఓర్వకల్లు 18.2, నంద్యాల 14.8, కృష్ణగిరి 13.4, హొళగుంద 13.2, మంత్రాలయం 11.6, ఇలా మొత్తం 32 మండలాల్లో 454.4 మి.మీ వర్షం కురిసింది. జిల్లా సగటున 8.4 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. ఈనెల సాధారణ వర్షపాతం 135 మి.మీ కాగా ఇప్పటివరకు 83 మి.మీ వర్షపాతం నమోదయ్యింది.

వైష్టవి బ్రాహ్మణ ద్రవిడ సంఘం ఎన్నిక

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బ్రాహ్మణులు కలిసి వైష్టవి బ్రాహ్మణ ద్రవిడ సంఘంగా ఏర్పడినట్లు గౌరవాధ్యక్షులు వేదాంత రంగనాథాచార్యులు ప్రకటనలో తెలిపారు. ఇరు రాష్ట్రాల్లోని బ్రాహ్మణులు సంఘటితంగా ఏర్పడటం సంతోషదాయకమని, బ్రాహ్మణుల అభివృద్ధికి సంఘం కృషిచేస్తుందని, సంఘం అధ్వర్యంలో పేద బ్రాహ్మణుల వివాహాలకు ఆర్థిక సహాయం, పిల్లలకు శిక్షణ తరగతులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అధ్యక్షులుగా హోసూరు సునీల్ కుమార్, ఉపాధ్యక్షులుగా నరేంద్ర, గౌరవ ఉపాధ్యక్షులుగా నందిపాటి నరసింహయ్య, కార్యదర్శిగా టి. అశోక్ కుమార్, కోశాధికారిగా సూర్యనారాయణ అచార్యులు, డైరెక్టర్ వేణుగోపాల అచార్యులు, సలహాదారులు వేదాంత రంగస్వామి, మదన్‌మోహన్ అచార్యులు ఆరుగురు సభ్యులతో కమిటీ ఎన్నుకొన్నట్లు చెప్పారు.

హోరాహోరీగా క్రీడా దినోత్సవ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాదినోత్సవం పురస్కరించుకొని జిల్లా క్రీడాప్రాధికారిక సంస్థ మైదానంలో నిర్వహిస్తోన్న పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగళవారం బాలుర విభాగంలో ఖోఖో, వాలీబాల్, షటిల్‌బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ముందుగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు. వాలీబాల్ పోటీల్లో రవీంద్ర ఉన్నత పాఠశాల జట్టు టైటిల్ కైవసం చేసుకోగా రన్నర్స్ ట్రోఫీని జిల్లా పరిషత్ కుంకునూరు జట్టు సాధించింది. ఖోఖో పోటీల్లో పాణ్యం కేశవరెడ్డి పాఠశాల జట్టు విజేతగా నిలవగా రన్నర్స్ ట్రోఫీని ఇండస్ పాఠశాల జట్టు సాధించింది. హ్యాండ్‌బాల్ పోటీల్లో బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల జట్టు విజేగా నిలవగా ఇండస్ పాఠశాల జట్టు రన్నర్స్ స్థానంలో నిలిచింది. షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ తనయ్(విజేత), ఆసిఫ్ (రన్నర్స్), డబుల్స్‌లో అభినయ్, తనయ్‌ల జంట (విన్నర్స్), ఆసిఫ్, అదీబ్ (రన్నర్స్), బాలికల విభాగంలో ఫరీహ (విజేత), హరిణి (రన్నర్స్), డబుల్స్‌లో ఫరీహ, అమ్ములు (విజేత), హరిణి, మీనా (రన్నర్స్) ట్రోఫీని కైవసం చేసుకొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి



ఖోఖో విజేత పాణ్యం కేశవరెడ్డి పాఠశాల జట్టు

ప్రత్యామ్నాయ సాగుకు మార్గదర్శకాలు

★ వందశాతంపై రాయితీ విత్తనాలు ★ 25 మండలాల్లో పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఈ ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులను అధిగమించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ సాగుకు చర్యలు మొదలు పెట్టింది. కీలకమైన జులై, ఆగస్టులో ఆశించిన వర్షాలు లేకపోవడంతో పంటల సాగు, దిగుబడులపై ఆశలు సన్నగిల్లాయి. జిల్లాలో సాధారణ సాగు 6,36,424 హెక్టార్లు కాగా 4,53,759 హెక్టార్లలో 71 శాతం పంటలు సాగయ్యాయి. వరి 76,474 హెక్టార్ల సాధారణ సాగుకాగా జలాశయాల్లో చుక్కనీరు లేక కేవలం పది శాతం 7568 హెక్టార్లలోనే సాగయ్యింది.

ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ సాగుకు ప్రణాళికలు రూపొందించింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీఈవోలు ధ్రువీకరించిన రైతులకు వందశాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేయాలని కమిషనరేట్ నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. ఇప్పటివరకు ఏరకమైన పంట సాగు చేయని, ఈ.పంటలో నమోదు కాని రైతులకు మాత్రమే వందశాతం రాయితీపై విత్తనాలను పంపిణీ చేస్తారు. ఈ రైతులు తప్పనిసరిగా విత్తు పనులు పూర్తిచేసి ఈ.పంటలో వివరాలు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. విత్తనాలు తీసుకొని విత్తుకోకపోతే ఆ విత్తనం పూర్తి ఖరీదును వ్యవసాయాధికారులు రైతుల నుంచి వసూలు చేయనున్నారు. భవిష్యత్తులో ఖరీఫ్ లేదా రబీలో రైతులకు రాయితీ విత్తనాలు తీసుకొనేందుకు అనర్హులుగా గుర్తించనున్నారు. జిల్లాలో 25 మండలాల్లోనే రాయితీ విత్తనాలు పంపిణీ చేయనున్నారు. ఆయా మండల వ్యవసాయాధికారులు తమ మండలాలకు రాయితీ విత్తనాలు అవసరమని వ్యవసాయశాఖ జేడీఏ కార్యాలయానికి నివేదికలు పంపారు. ఆమేరకు కోడుమూరు, కృష్ణగిరి, పాణ్యం, గడివేముల, బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, ఆదోని, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, ఆస్పరి, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి, పత్తికొండ, దేవనకొండ, మద్దికెర, తుగ్గలి మండలాల్లో విత్తనాలను బుధవారం నుంచి పంపిణీ చేయనున్నారు. ఈమేరకు ఆయా మండలాల వ్యవసాయాధికారులు రాయితీ విత్తనాలను ఈ.పోస్ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ ఆదేశాలు జారీచేశారు. రైతుకు 5 ఎకరాలకు సరిపడా విత్తనాలు మాత్రమే అందివ్వనున్నట్లు జేడీ న్యూస్‌టుడేతో తెలిపారు. రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తున్న పంటలనే సాగు చేయాలని, వర్షాలు కురుస్తున్నాయని పత్తి, వేరుసెనగ సాగు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వచ్చేమాసంలో కురిసే వర్షాలకు ఈ రెండు పంటలు దెబ్బతింటాయన్నారు.



ఉమామహేశ్వరమ్మ జేడీ



వర్షాలతో పచ్చగా వేరుసెనగ పంట

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో పంటల సాగు హెక్టార్లలో..

ప్రధాన పంట	సాధారణం	గతఏడాది సాగు	ప్రస్తుత సాగు	శాతం
వరి	76,474	14,407	7568	10
మొక్కజొన్న	31399	22929	31770	101
కొర్ర	14192	10017	4499	32
కంది	60835	85300	56923	94
పెసలు	1811	1763	788	44
మినుములు	5521	11032	12255	222
వేరుసెనగ	110124	94999	76215	69
ఆముదం	35731	17146	10680	30
మిరప	16936	17251	6475	38
ఉల్లి	20754	19147	11686	56
పత్తి	208221	149744	218424	105

14,478 మంది రైతులకు సూక్ష్మపోషకాలు

ఈఖరీఫ్‌లో భూఆరోగ్యకార్డులు కలిగిన రైతులకు జింక్, జిప్సమ్, బోరాన్, ఐరన్ వంటి సూక్ష్మపోషకాలను అందిస్తున్నామని, 7985 మెట్రిక్ టన్నులు కేటాయించగా ఇప్పటి వరకు 6343.4 మె.ట సూక్ష్మపోషకాలను 14,478 మంది రైతులకు పంపిణీ చేసినట్లు జేడీ వెల్లడించారు. ఈ సూక్ష్మపోషకాలు 33,749.7 హెక్టార్లకు సరిపోతాయన్నారు.

33 వేలమంది బీమా ప్రీమియం చెల్లింపు

వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా బ్యాంకుల్లో పంటరుణాలు తీసుకున్న రైతులు, పంటరుణాలు తీసుకోని నాన్‌లోనీ రైతులు మొత్తం 35,057 మంది రైతులు బీమా చేసుకున్నారని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. నాన్‌లోనీ రైతులు 18 మండలాల్లోనే వేరుసెనగకు బీమా చేశారని, 59,513.90 హెక్టార్లకుగాను 33,357 మంది లోనీ రైతులు మొత్తం ప్రీమియం రూ.4,93,06,779 చెల్లించారన్నారు. నాన్‌లోనీ ఫార్మర్స్ 1700 మంది వాతావరణ ఆధారిత బీమా కింద వేరుసెనగకు బీమా చేశారని ఆమె వెల్లడించారు.

చెంచులకు పూర్తి రాయితీపై బిందు సేద్యం పరికరాలు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో చెంచు గూడేల్లో బోరుబావులున్న చెంచులకు 100 శాతం రాయితీపై బిందు, తుంపర సేద్యం పరికరాలు అందజేయనున్నట్లు ఏపీఎమ్ఐపీ పీడీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి, నాగలూటి, నల్లకాల్వ గ్రామాలతో పాటు వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లో జరుగుతున్న బిందు సేద్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాల ద్వారా చెంచు గూడేల్లో చెంచులను బిందు సేద్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 20,500 హెక్టార్లలో బిందు సేద్యం లక్ష్యం కాగా ఇప్పటిదాకా 15,500 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 2,445 హెక్టార్లకు 2,150 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ, 10 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓసీలకు 90 శాతం రాయితీలో రూ.2 లక్షల వరకు, 10 ఎకరాల పైగా పొలం ఉన్న వారికి 50 శాతం రాయితీలోను రూ.4 లక్షల వరకు మంజూరు చేస్తామన్నారు. వ్యవసాయం పట్ల ఆసక్తి ఉండి బోరుబావులున్న చెంచులను గుర్తిస్తున్నామన్నారు. గత ఏడాది బైర్లూటిలో చేపట్టిన ఈ పనులు ఎలా జరుగుతున్నది పరిశీలించినట్లు తెలపారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. పంటకు నీరందటం వల్ల దిగుబడి పెరుగుతుందన్నారు. కలుపు తక్కువ కావడంతో కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. ఎరువులను నీటిలో కరిగించి పంపటం వల్ల ఎరువుల ఖర్చు తగ్గుతుందన్నారు. జిల్లాలో సెప్టెంబర్ 5వ తేదీ వరకు స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో అర్హులైన రైతులు మీ సేవ ద్వారా పీడీ కార్యాలయానికి వచ్చి మంజూరు చేయించుకునేవారని, ఈ ఏడాది నుంచి బయోమెట్రిక్ ద్వారా ఆధార్ నమోదు చేసి వేలిముద్రలు వేసి తీసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



బైర్లూటిలో బిందు సేద్యం ఏర్పాటును పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాసులు

కట్టుకున్నోడే నరకం చూపించాడు

◆ పెళ్లైన తొమ్మిది నెలలకే దారుణం ◆ భర్త, కుటుంబసభ్యులపై ఫిర్యాదు

ఈడొచ్చిన అమ్మాయికి పెళ్లంటే నూరేళ్ల పంట. అందరిలాగే ఆ అమ్మాయి పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకొని కోటి ఆశలతో మెట్టింట అడుగుపెట్టింది. భవిష్యత్తును ఉన్నతంగా ఊహించుకొని భర్తను మనసారా ప్రేమిస్తూ.. జీవనం సాగించాలనుకుంది. కలలన్నీ కల్లలయ్యాయి. ఆ ఆశలన్నీ అడియాశలయ్యాయి. కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రమాణం చేసిన కట్టుకున్నోడు నరకం చూపించాడు. వివాహం జరిగి ఏడాది కాకముందే అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. రెండు పదులు దాటని ఆ అమాయకురాలు తట్టుకోలేకపోయింది. ఎవరితోనూ చెప్పుకోలేక మదనపడింది. కారణాలు ఏవైనా అనుమానాస్పద స్థితిలో తనువు చాలించింది.
-న్యూస్‌టుడే, బీరవోలు(బనగానపల్లి గ్రామీణ)

బనగానపల్లి మండల పరిధిలోని బీరవోలు గ్రామానికి చెందిన దేశపోగుల సుబ్బరాయుడు, అచ్చమ్మల కుమారుడు రాజమోహన్‌కు, నందివర్గం గ్రామానికి చెందిన సబ్బరాయుడు, నాగమణిల కుమార్తె లక్ష్మి(18)కి తొమ్మిది నెలల కింద వివాహం జరిగింది. పెళ్లి సమయంలో అమ్మాయి తరపు వాళ్లు కట్నకానుకలు సమర్పించారు. పెళ్లయిన కొన్ని రోజుల నుంచే భర్త, అతని కుటుంబసభ్యుల నుంచి అదనపు కట్నం కోసం వేధింపులు మొదలయ్యాయి. నిత్యం సూటిపోటి మాటలతో చిత్రహింసలు పెట్టారు. ఈక్రమంలో ఆమె మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. తమ బిడ్డను భర్త, అతని కుటుంబసభ్యులే గొంతు నులిమి చంపారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తండ్రి సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు రాజమోహన్, అతని కుటుంబసభ్యులు నలుగురిపై నందివర్గం హెడ్‌కానిస్టేబుల్ రామయ్య కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై హనుమంతరెడ్డి తెలిపారు.



మృతురాలు లక్ష్మి

16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల అటవీ ప్రాంత పరిధిలోని మూడు చోట్ల నిర్వహించిన దాడుల్లో 16 ఎర్రచందనం దుంగలు, 16 మంది రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. పోరుమామిళ్ల సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టు అయిన వారిలో మోస్టువాంటెడ్ స్మగ్లర్లు బెంగళూరుకు చెందిన శశికుమార్, నెల్లూరు జిల్లా ఇంజమూరు గుద్దేటి రాంనాథ్‌రెడ్డికి అనుచరులైన చలమచర్ల శ్రీనివాసులు, నల్లు కిష్టయ్య, షేక్ చింపర్తి పక్కువల్లి ఉన్నారన్నారు. వీరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎర్రచందనం దుంగలను నరికి బెంగళూరు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. పోరుమామిళ్ల మండలం పరిధిలోని వెంకటాపురం సమీపంలో చేపట్టిన వాహనాల తనిఖీలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రామేశ్వరం గ్రామానికి చెందిన చలమల చెర్ల శ్రీనివాసులు, సవరం కిట్టయ్య, షేక్ నాయబ్ రసూల్ ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం సంజీవరాయుపేట, బసన్నపల్లెకు చెందిన రత్తయ్య, రామాపురం ఆవుల పోలిరెడ్డి, కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలానికి చెందిన సవరం వీరయ్యలను ఈ కేసులో అరెస్టు చేశామన్నారు. కలసపాడు మండలంలోని నీలాపురం అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో కర్నూలు జిల్లా పాణ్యంకు చెందిన నల్లు కిట్టయ్య, ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట మెగావత్ రామకృష్ణనాయక్, కర్నూలు జిల్లా రుద్రవరంపుల్లెడ మల్లేశ్వరుడు, రామాపురం రసూల్‌బాషా, రామేశ్వరానికి చెందిన సవరం రమణయ్యలను అరెస్టు చేశామని చెప్పారు. వీరి నుంచి ఒక ద్విచక్ర వాహనం, 141 కిలోల బరువున్న 5 ఎర్రచందనం దుంగలు, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాశినాయన మండలం ఇగుళ్లపాడు అటవీప్రాంత పరిధిలోని తోకరస్తా ప్రాంతంలో రవాణాకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దాడిలో చాపాడు మండలం ఖాదరపల్లె చింపతి ఫక్రువల్లి, మహబూబ్‌బాషా, యాపరపల్లె ఆలీ, కడప పట్టణంలోని భాగన్యనగర్ కాలనీకి చెందిన సురభి మహేష్, రామేశ్వరం గ్రామానికి చెందిన సవరం శ్రీనివాసులను అరెస్టు చేశామని తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న సీఐ పద్మనాభన్, పోరుమామిళ్ల, కలసపాడు, బి.కోడూరు మండలాల ఎస్సైలు పెద్దఓబన్న, వెంకటరమణ, మద్దిలేటి, ఏఎస్సై పుల్లన్న, సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు. 16 మంది స్మగ్లర్లను అరెస్టు చేయటంలో కృషి చేసిన ఎస్సైలు, పోలీసులను డీఎస్పీ అభినందించారు.



స్మగ్లర్లతో పోలీసు సిబ్బంది



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనువాసులు



కేంద్రాలకు బయల్దేరిన బస్సులు



ఈవీఎంను పరిశీలించుకుంటున్న ఉద్యోగులు



సీసీ కెమెరాల ఈ-మానిటరింగ్‌పై పోలీసులకు అవగాహన



భోజనానికి వరుసలో నిల్చున్న సిబ్బంది



అవాంఛనీయ సంఘటనల్లో నీళ్లు చల్లి చెదరగొట్టే పోలీసు వాహనం

▸▸ పకడ్బందీగా ఎన్నికలకు ఏర్పాట్లు


▸▸ ఏజెంటుగా సమర్థుడికే అవకాశం

▸▸ ఇంటి నుంచే కార్యాచరణ

వ్యూహాలకు 'పదును'

ప్రచారాలతో అలసిపోయిన ప్రధాన పార్టీలు రెండూ ఎన్నికల రోజు అవలంబించాల్సిన వ్యూహాలపై భారీ ఎత్తున కసరత్తులు చేశాయి. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా పోలింగ్ జరిపించుకునేందుకు వ్యూహ రచన చేశాయి. పోలింగ్ కేంద్రాల్లో పార్టీల తరపున కూర్చునే ఏజెంట్లను సమర్థులను నియమించేందుకు రోజంతా చర్చలు సాగాయి. మధ్యమధ్యలో నాయకులతో చరవాణుల్లో సంప్రదింపులు, పోలింగ్ రోజు అనుసరించాల్సిన విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం







ఎన్నికల రోజు రానే వచ్చింది. ఇన్ని రోజులు ఒక ఎత్తయితే, పోలింగ్ రోజు అనుసరించే వ్యూహం మరో ఎత్తు. దీంతో ఈ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రత్యర్థులను కట్టడి చేయడం.. వ్యూహాలకు ప్రతి వ్యూహాలతో సమాధానం చెప్పేందుకు తెదేపా, వైకాపా నాయకులు వ్యూహ రచన చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గం వారీగా తమ బలాబలాలను అంచనా వేసుకున్న ప్రధాన పార్టీలు ఎన్నికల నాడు అనుసరించాల్సిన వ్యూహాలపై ఒక అంచనాకు వచ్చాయి. ప్రధానంగా ప్రత్యర్థి అంచనాలకు మించి తమ వ్యూహాలు ఉండే విధంగా పటిష్ట ప్రణాళికలను వేసుకున్నాయి. మంగళవారం ఇరు పార్టీల అభ్యర్థుల ఇళ్లలో ఇదే వాతావరణం కనిపించింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇంటి వద్దే ఉంటూ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో పరిస్థితిని ఫోన్లలో అడిగి తెలుసుకున్నారు. ఒక పార్టీ తరపున అయితే ముఖ్య నాయకులు ఇద్దరూ పట్టణాన్ని రెండు విభజించుకుని పాత పట్టణంలో ఒకరు, మిగతా పట్టణంలో మరొకరు ఎన్నికల రోజు పోలింగ్‌ను పర్యవేక్షించుకునే విధంగా ప్రణాళిక వేసుకున్నారు. మరో పార్టీలో కీలక అభ్యర్థి ఒకరు నియోజకవర్గం మొత్తం తిరుగుతూనే అదే స్థాయి నాయకులను కొన్ని కీలక ప్రాంతాలను పర్యవేక్షించే బాధ్యతలను అప్పగించారు. ఇలా ఎవరికి వారు వారి ఆలోచనలకు పదును పెట్టారు.

సమర్థులనే ఏజెంట్లుగా..

ఎన్నికల రోజు సమర్థులనే ఏజెంట్లుగా నియమించుకోవాలని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఏజెంట్ల ఎంపిక విషయంపై తెదేపా, వైకాపాలు రెండూ ప్రత్యర్థి పార్టీల ఏజెంట్లు ఎవరో ముందుగా తెలుసుకుని ఆ ప్రకారం తమ ఏజెంట్లను పెట్టుకోవాలనే భావనతో ఉన్నాయి. రాత్రి బాగా పొద్దుపోయే వరకు రామనాథరెడ్డినగర్‌లోని వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఇంటి వద్ద కోలాహలం కనిపించింది. సాయంత్రం వరకు ఏజెంటు ఫారాలు ఎవరికీ ఇవ్వలేదు. ముఖ్యంగా పట్టణానికి సంబంధించి ఏజెంట్ల ఎంపికలో ఆచితూచి అడుగులు వేసింది. అలాగే పద్మావతినగర్‌లోని తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నివాస గృహంలోనూ ఏజెంట్ల ఫారాలు ఇవ్వడంపై పార్టీ నాయకులు కూడా సుదీర్ఘంగా చర్చించి చివరకు ఏజెంట్లను ఎంపిక చేశారు. బలహీన ఏజెంట్లను నియమించుకుంటే ప్రత్యర్థి పార్టీకి అవకాశం ఇచ్చినట్లవుతుందని భావించి ఇరు పార్టీలు తాము సమర్థులమని భావించిన వారికే ఫారాలు అందించాయి. ఓటర్లను బాగా గుర్తుపట్టే స్థానికులకు, కేంద్రంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే వారికే వీటిని రాత్రి బాగా పొద్దుపోయే వరకు అందిస్తూనే ఉన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తమకు సమాచారం చేరే విధంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

అనుకూల ఓటింగ్‌కు ప్రయత్నాలు


నియోజకవర్గాన్ని క్లస్టర్లుగా విభజించుకున్న తెదేపా, వైకాపాలు పోలింగ్ రోజు తమకు అనుకూలమైన వర్గాలు, సానుభూతిపరులు, పార్టీ ఓట్లను పూర్తిగా పోల్ చేయించుకునేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసుకున్నాయి. ఇప్పటికే ఆయా పార్టీల స్థానిక నాయకులు తమకు అనుకూలమైన ఓటర్లను ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా కట్టడి చేసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఫోన్ చేసి మరీ పిలిపించుకున్నారు. తమకు అనుకూలం కాని ప్రాంతాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై తెదేపా, వైకాపా నాయకులు ఒక ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు ఆయా పార్టీ నాయకులు చెబుతున్నారు. గోస్పాడు మండలంలోని మూడు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నా ప్రధాన పార్టీ అక్కడి ఓటర్లు పట్టు జారకుండా చూసుకోవడంతోపాటు ఉదయాన్నే వారి ఓట్లను వేయించుకునే దిశలో ప్రయత్నాలు చేస్తోంది. నంద్యాల పట్టణంలోని పాత బస్తీలో తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను ఉదయమే వచ్చి ఓటేయాలని ఆ పార్టీ స్థానిక నాయకులు ఇప్పటికే కొన్ని కుటుంబాలను ఆదేశించాయి. ప్రధాన పార్టీకి మద్దతుగా నిలిస్తున్న ఒక సామాజికవర్గ ఓటర్లను ఆ సంఘం నాయకులు రాత్రి బాగా పొద్దుపోయే వరకు కచ్చితంగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. అలాగే పట్టణ శివారు ప్రాంతంలోని ఒక కాలనీలో గత ఎన్నికల్లో దెబ్బతిన్న ఒక పార్టీ ఇప్పుడు ఆ ప్రాంతం తమకు అనుకూలమని భావిస్తుండటంతో ఇక్కడ ఎలాగైనా మెజార్టీ తగ్గించాలనే ఉద్దేశంతో అక్కడ పోలింగ్ రోజు అనుసరించాల్సిన వ్యూహంపై ఒక పార్టీ నాయకుడు చర్చలు జరిపారు. గ్రామ నాయకులెవరూ నంద్యాల పట్టణంలో ఉండకూడదని ఆయా గ్రామాలకు రాత్రికే చేరుకోవాలని ఇరు పార్టీలు ఆదేశించాయి. ఉదయం 6:30 గంటలకే బూత్‌ల వద్దకు చేరుకునే విధంగా వ్యూహాలు సిద్ధం చేసుకున్నారు. పార్టీ అభ్యర్థుల ఆదేశాల మేరకు ఇరు పార్టీల ముఖ్యులు పట్టణంలోని కొందరు ప్రముఖులు, తటస్థుల ఇళ్లకు వెళ్లి చివరి ప్రయత్నంగా మద్దతు కోరారు.

సాంఘిక మాధ్యమాల ద్వారా ప్రచారం

ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఎలాగున్నా సాంఘిక మాధ్యమాల ద్వారా పట్టణంలో ఇరుపార్టీల కార్యకర్తలు ప్రచారం చేసుకున్నారు. తాము ఎలా గెలుస్తున్నామో చెప్పుకొంటూ సందేశాలు, పోస్టింగులు చేసుకున్నారు. పనిలో పనిగా ఇతర జిల్లాల్లో తమ పార్టీ నాయకులు చేసిన ప్రసంగాలు, ప్రత్యర్థి పార్టీలకు చేసిన సవాళ్లు, విమర్శలు, ప్రతి విమర్శలను వాట్సప్‌ల ద్వారా షేర్ చేసుకున్నారు.

తొలి ఓటరు వెంకట సుబ్బారెడ్డి

నంద్యాల పట్టణం, గోస్పాడు, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి ఓటరు ఎవరు, చివరి ఓటరు ఎవరు అనేది కొంత ఆసక్తి ఉంటుంది. ఈ నేపథ్యంలో న్యూస్‌టుడే ఆ వివరాలు సేకరించింది.


FS2087674
సుభాష్ గూడంచెర్ల
నాగేశ్వర రావు గూడంచెర్ల
HNO 12-89-2
20 లింగము పు

గూడచర్ల సుభాష్, బీవీ నగర్, చివరి ఓటరు

నియోజకవర్గానికి తొలి ఓటరుగా వెంకట సుబ్బారెడ్డి నిలిచారు. ఈయన నంద్యాల మండలం పోలూరు గ్రామానికి చెందిన ఓటరు. నియోజకవర్గంలో ప్రథమ పోలింగ్ కేంద్రం పోలూరులోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల 3వ తరగతి గదిని ఎంపిక చేశారు. ఈ కేంద్రం తొలి పోలింగ్ కేంద్రం కాగా ఇందులో తొలి ఓటరు వెంకట సుబ్బారెడ్డి. నంద్యాల మండలంలో కూడా ఈయనే ప్రథమ ఓటరు.

☛ నంద్యాల మండలంలో చివరి ఓటరుగా చాబోలు గ్రామానికి చెందిన తిమ్మక్క నిలిచారు. ఈమె చాబోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 210వ పోలింగ్ కేంద్రంలో చివరి ఓటరు.

☛ ఇక నంద్యాల పట్టణంలో తొలి ఓటరుగా లక్ష్మీదేవి నమోదయ్యారు. పట్టణ శివారులోని ఎస్సార్బీసీ కాలనీకి చెందిన ఈమె ప్రస్తుత ఎన్నికల్లో నందమూరినగర్‌లోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో ఓటు వినియోగించుకోనుంది. ఈ పోలింగ్ కేంద్రం సంఖ్య 18.

☛ ఇక పట్టణంలో చివరి ఓటరుగా బొగ్గులైన్‌లో ని హిందూ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలోని ఓటరు అడ్డాకుల డేవిడ్ నిలిచారు. ఇది 166వ పోలింగ్ కేంద్రం.

☛ నియోజకవర్గంలోని ప్రథమ ఓటరు నంద్యాల మండలం పోలూరు గ్రామానికి చెందిన వ్యక్తి కాగా చివరి ఓటరు మాత్రం గోస్పాడు మండలంలోని బీవీ నగర్ గ్రామానికి చెందిన బీవీ నగర్ గ్రామానికి చెందిన ఓటరు. ఈ ఓటరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 238వ పోలింగ్ కేంద్రంలో చిట్ట చివరి వ్యక్తి.

గోస్పాడు మండలంలో...

గోస్పాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 30,095 ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితా ప్రకారం ఈ మండలంలో మొదటి ఓటరుగా పార్వతీపురం గ్రామం 2వ వార్డులో 202వ బూత్‌లో పబ్బతి భాస్కర్ కుమారుడు పబ్బతి ఓబులేసు (22) నమోదయ్యారు. మండలంలో చివరి ఓటరుగా బీవీనగర్‌లో 12వ వార్డులో 238 బూత్‌లో గూడచర్ల నాగేశ్వరరావు కుమారుడు గూడచర్ల సుభాష్ (20) పేరు నమోదైంది.



సామగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాలకు పయనమైన ఎన్నికల సిబ్బంది



తమకు కేటాయించిన కేంద్రాలను చూసుకుంటున్న సిబ్బంది



పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి ఏర్పాట్లు


నంద్యాల ఉప సంగ్రామం

☛ ఉప ఎన్నికల్లో డబ్బు పంపిణీ రగడ

☛ ధనవంతులు సైతం చేయి చాపుతున్న వైనం

పంచారా... పంచుకున్నారా!

నంద్యాల, న్యూస్‌టుడే: గత రెండు రోజులుగా నంద్యాలలో విజయమే లక్ష్యంగా రాజకీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున డబ్బు విచ్చలవిడిగా పంపిణీ అవుతోంది. పైస్థాయి నుంచి పంపిణీ అయిన డబ్బు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల నుంచి ఏ మేరకు ఓటర్ల దరికి చేరిందో నిక్కచ్చిగా చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. నంద్యాలలో మంగళవారం ఏ వీధిలో చూసినా ఓటరు చీటీలు (స్లిప్) తమకు రాలేదని తమవి వేరేవారు సంతకం చేసి తీసుకున్నారని నేరుగా అభ్యర్థుల ఇళ్లు, కార్యాలయాల వద్దకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారు. ఓటరు చీటీ ఉంటేనే డబ్బు పంపిణీకి అవకాశం ఉంటుందన్న భావనతో డబ్బు అందని ఓటర్లంతా ఇలా నాయకుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నంద్యాలలో 1.50 ఓటర్లకుగాను ప్రధాన నాయకులు రూ. 45 కోట్లు రెండో, మూడో శ్రేణి నాయకులకు పంపిణీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఒక పార్టీ ఓటుకు రూ. 2 వేలు, మరో పార్టీ రూ. వేయి పంపిణీ చేసినట్లు సమాచారం. దీంతో కొన్నిచోట్ల రెండు పార్టీల నుంచి ఒక్కో ఓటరుకు రూ. 3 వేలు అందినట్లు కూడా సమాచారం. ఇవన్నీ ఓటరు చీటీ ఉంటేనే ఇస్తున్నారు. కొన్నిచోట్ల కొందరు డీలర్లు, అంగన్‌వాడీ మహిళలు ఈ చీటీల పంపిణీలో చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. వారే చీటీలను ఉంచుకుని నాయకుల నుంచి డబ్బులు కాజేసినట్లు కూడా వినికిడి. కాగా డబ్బు అందలేదని వందల్లో ఫిర్యాదులు వస్తుండటంతో ప్రధాన నాయకులు అసలు డబ్బులు పంచారా.. పంచుకున్నారా.. అనేది తెలియక మల్లగుల్లాలు పడుతున్నారు. దీంతో రూ. కోట్లు బయటకు తీసినా అవి ఓటర్లకు అందాయా, లేక వీధి నాయకుల ఇళ్లకు చేరాయా అన్న దానిపై నాయకులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చివరి నిమిషంలో చోటా నాయకులను నిలదీయలేక ప్రధాన నాయకులు తలలు పట్టుకుంటున్నారు. డబ్బు పంపిణీ విషయంలో పార్టీలు వెనుకడుగు వేయడం లేదు. ఇక ఓటుకు నోటు కోసం ధనవంతులు, కొందరు వ్యాపారులు, ఉద్యోగులు సైతం చేయి చాపేందుకు వెనుకాడటం లేదంటే డబ్బు ప్రభావం ఎన్నికల్లో ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. మంగళవారం రాత్రి వరకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే డబ్బు పంపిణీ ఉద్ధృతి పెరిగింది. కొన్ని వీధుల్లో కొన్ని సామాజిక వర్గాల ఓట్లు తమకు రావు అన్న నమ్మకం ఉన్న ప్రాంతాల్లో అక్కడికి డబ్బు పంపిణీ చేయలేదని తెలుస్తోంది. డబ్బు పంపిణీలో వీధి నాయకులదే ప్రధాన పాత్ర కావడంతో, డబ్బు పంపిణీ ఫిర్యాదులు కూడా ఎక్కువగా ఉన్నాయి. మరో వైపు సోదాలు కేవలం సరిహద్దులకే పరిమితం కావడం, కొందరి నాయకుల ఇళ్లు తప్పితే వీధుల్లో జరుగుతున్న డబ్బు పంపిణీనీ పట్టించుకున్న దాఖలాలు లేవు.






సామగ్రితో బస్సు వద్దకు వచ్చిన సిబ్బంది



విధులకు బస్సుల్లో వెళ్తున్న పోలీసులు, ఇతర సిబ్బంది



ప్రచారం ముగిసింది. ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారంతోపాటు పోటాపోటీగా డబ్బులు పంపిణీ చేశారు. దాంతో నియోజకవర్గంలో చాలా వరకు ఓటర్లకు రెండు ప్రధాన పార్టీల నుంచి డబ్బులు అందాయి. ఇప్పుడు ఓటర్లు తమకే ఓటు వేస్తారో లేదోననే సందేహం నాయకుల్లో కలుగుతోంది.. ఈ విషయాన్ని తెలుపుతూ వేసిన వ్యంగ్య చిత్రమిది. *– న్యూస్‌టుడే, గోనెగండ్ల*



ల్యాప్‌టాప్‌ను పరిశీలిస్తున్న ఉద్యోగి



సిబ్బందికి విధుల కేటాయింపును పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి



ఎన్నికల విధుల కేటాయింపునకు హాజరైన సిబ్బంది

మాయదారి రోగాలు

- సాంక్రమిక వ్యాధులతో గొర్రెలు, మేకలు మృత్యువాత
- బీమా చెల్లిస్తున్నా అందని పరిహారం
- పశువైద్యశాలల్లో అరకొరగా మందులు
- చోద్యం చూస్తున్న పశుసంవర్ధకశాఖ

గొర్రెలు, మేకల పెంపకదారులకు కష్టాలు చుట్టుముట్టాయి. పసి పిల్లాలగా పెంచుకుంటున్న జీవాలు కళ్లముందే ఒక్కొక్కటి మృతిచెందుతుంటే దిక్కుతోచక దిగులు చెందుతున్నారు. కరవు కాటకాలు ఎదుర్కొంటున్న రైతన్నలు ప్రత్యామ్నాయ ఆదాయం వైపు అడుగులేస్తున్న పరిస్థితుల్లో ఎదురవుతున్న కష్టాలతో కోలుకోలేకపోతున్నాడు. గొర్రెల పెంపకం చేపడుతున్న వారికి అధికారులు ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. దీంతో పెంపకందారులు గొర్రెలకు సోకుతున్న వ్యాధులతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవల ఎన్నో జీవాలు మృత్యువాతపడుతున్నాయి. ఈనేపథ్యంలో గొర్రెలు, మేకల పెంపకందారుల వెతలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ, వెల్దుర్తి



గాలి కుంటువ్యాధి సోకడంతో మృతి చెందిన గొర్రెలు

జిల్లాలో దాదాపు 24 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయి. వీటికి వాతావరణ మార్పుల సమయంలో అనేక వ్యాధులు ప్రబలుతాయి. వర్షాకాలంలో వచ్చే గాలికుంటు, నోటి జల్లు, గిట్టలు పగలడం వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఈవ్యాధులు డిసెంబర్ దాక గొర్రెలు, మేకలకు వస్తుంటాయి. అయితే వీటి నివారణకు రైతులు, గొర్రెల పెంపకందారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశు సంవర్ధకశాఖ సిబ్బంది ఎలాంటి అవగాహన కల్పించడం లేదు. వ్యాధులు ప్రబలకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక ఏటా గొర్రెల పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అరకొరగా మందుల సరఫరా

ప్రస్తుతం గొర్రెలకు గాలికుంటు వ్యాధి సోకుతోంది. నివారణగా అవసరమైన మందులను సరఫరా చేయకపోవడంతో రైతులు బయటకొనుగోలు చేయాల్సి వస్తోంది. పశు వైద్యశాలలో కేవలం నట్టల నివారణ మందు, ఈటీ సూదులు మాత్రమే వేస్తున్నారని పూర్తి స్థాయిలో వ్యాధులకు మందులు అందించటంలేదని గొర్రెల పెంపకందారులు వాపోతున్నారు. గాలికుంటు, నోరు, గిట్టలు నీలినాలుక వ్యాధి, పగుళ్ల వ్యాధులకు సొంతంగా తెచ్చుకుంటున్నారు. గాలి కుంటు వ్యాధికి ముందస్తు టీకాలు ఇవ్వకపోవడంతో ఒక గొర్రెకు వ్యాధి సోకితే పక్క వాటికి సైతం వ్యాధి సోకి మృతి చెందుతున్నాయి. ఈకారణంగానే వెల్దుర్తిలోని ఒక గొర్రెల మందలో గాలికుంటు వ్యాధి కారణంగా వారం వ్యవధిలోనే 20 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలు ఏకారణంగా మృతిచెందిన విషయాన్ని తెలుసుకునేందుకు పెంపకందారులు వ్యయప్రాయసలు పడుతున్నారు.

బీమా అందక అవస్థ

గొర్రెల పెంపకందారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా ఏమాత్రం బాధితులకు ధీమా ఇవ్వడం లేదు. బీమా సంస్థలు విధిస్తున్న షరత్తులతో వ్యాధులు, ప్రమాదం కారణంగా చనిపోయిన వాటికి సైతం ఎలాంటి పరిహారం అందడం లేదు. బీమా సంస్థ సిబ్బంది గొర్రెలు కళ్లు తెరచుకుని మృతిచెందితే బీమా ఇవ్వడం లేదు. బీమా ప్రిమియం చెల్లించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం బీమా సంస్థకు, గొర్రెల పెంపకందారులకు మధ్య సమన్వయం చేసి ప్రిమియం చెల్లించేందుకు సహకరించాలి. అయితే ఆదిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

- వెల్దుర్తి సమీపంలోని 44వ జాతీయరహదారిలో రోడ్డు ప్రమాదం కారణంగా దాదాపు 18 గొర్రెలు మృతిచెందాయి. ప్రమాదం కారణంగా రూ. 1.50లక్షల నష్టం వాటిల్లింది. అయితే బీమా ప్రిమియం చెల్లించినా ఎలాంటి పరిహారం అందలేదు.

ప్రత్యేక బృందాలను పంపిస్తాం

- సుదర్శన్ కుమార్, జేడీ

సీజనల్‌లో వ్యాధుల నివరణకు ప్రత్యేక బృందాలను పంపిస్తాం. మందుల విషయంలో జీఎస్‌టీతో కొంత ఇబ్బంది ఏర్పడింది. ఈ వారంలో అన్ని వైద్యశాలలకు మందులు సరఫరా చేశాం. మందుల కొరత లేకుండా చూస్తాం.

పరిహారం అందలేదు

- మస్తాన్, గొర్రెల పెంపకందారుడు



గతంలో అనేక సార్లు గొర్రెలకు బీమా చెల్లించాం. అయితే గొర్రెలు వ్యాధులు, ప్రమాదకారణంగా మృతిచెందినా పరిహారం అందలేదు. దీంతో ప్రిమియం చెల్లించడం మానేశా. అధికారులు సైతం బీమా ప్రీమియం విషయంలో ఎలాంటి సహాకారం అందించడం లేదు. ఇప్పటికైనా సహకారం అందించాలి.

మందులు బయట కొంటున్నాం - వీరన్న



ప్రస్తుతం వస్తున్న గాలి కుంటు వ్యాధికి సంబంధించిన నివారణ మందులు బయట కొనుగోలు చేస్తున్నాం. పశువైద్యశాలలో కేవలం నట్టల నివారణ మందు, ఈటీ మందులను మాత్రమే ఇస్తున్నారు. దీంతో గొర్రెలను కాపాడుకునేందుకు బయట అధిక ధరలతో కొనాల్సి వస్తోంది. ఏటా నష్టపోతూనే ఉన్నాం.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు త్రిపుల్ తలాక్‌పై తీర్పు వెలువరించడం హర్షించదగిన విషయమని, ముస్లిం మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం లభించినట్లయ్యిందని మహిళా ఉద్యోగినుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కె.సరస్వతి మంగళవారం అన్నారు. తలాక్ అంటే ముస్లిం మహిళలకు భయం ఉండేదని, నేడు వారికి రక్షణ కల్పించినట్లయ్యిందన్నారు.

ముగిసిన శివచతుస్సప్తాహ భజనలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా భక్తబృందాలు చేపట్టిన అఖండ శివచతుస్సప్తాహ భజనలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని వీరశిరోమండపంలో అఖండ భజనలు ముగియడంతో అర్చకులు లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ సంకల్పం పఠించారు. దేవస్థానం ఈవో భరత్‌గుప్తా, అర్చకులు, స్థానాచార్యులు, వేదపండితులు చండీశ్వరునికి షోడశోపచార పూజలు, పూర్ణాహుతి ద్రవ్యాలతో పూజించి తదుపరి వాటిని హోమగుండంలోకి సమర్పించి పూర్ణాహుతికి ముగింపు పలికారు. తర్వాత కలశోద్వాసన చేశారు. అవబృద కార్యక్రమంలో మల్లికా గుండంలో చండీశ్వరునికి సంప్రదాయం ప్రకారం స్నపన క్రతువు నిర్వహించారు. శ్రావణమాసం అంతా నిరంతరం కర్నూలుకు చెందిన నాలుగు, కర్ణాటకకు చెందిన రెండు భజన బృందాల భక్తులు పాల్గొన్నారు.

మృతికా గణపతులనే నెలకొల్పాలి

శ్రీశైల మహాక్షేత్రంలో స్థానికులు మృతికా గణపతులనే (మట్టితో తయారు చేసిన) నెలకొల్పాలని మంగళవారం దేవస్థానం ఈవో భరత్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర పరిధిలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఆ విగ్రహాలను జల నిమజ్జనం చేసినప్పుడు జలచరాలకు తీవ్ర హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. నిర్వాహకులు అందరూ ఈ నిబంధనలను పాటించాలన్నారు. అంతేకాకుండా ఉత్సవ వేదికల వద్ద గరిష్ఠంగా ఐదారు అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాలనే నెలకొల్పాలని సూచించారు.

అక్టోబరులో క్యాన్సర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన

కర్నూలు వైద్యాలయం: కర్నూలు సర్వజన వైద్యశాలలో రాష్ట్రస్థాయి క్యాన్సర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన, గైనిక్ కొత్త విభాగం ప్రారంభోత్సవం వచ్చే అక్టోబరులో ఉంటుందని ఆసుపత్రి పర్యవేక్షకులు డా. చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు కలిసి ప్రారంభిస్తారని వెల్లడించారు. సోమవారం విజయవాడలో వైద్యఆరోగ్య శాఖమంత్రిని కలిసినట్లు ఆయన తెలిపారు. క్యాన్సర్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన రూ.120 కోట్లకుగాను కేంద్రం రూ.55 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారని, కొత్త గైనిక్ విభాగానికి అవసరమైన అన్ని పరికరాలు మంజూరు చేస్తానని డీఎంఈ హామీ ఇచ్చారని వివరించారు.

8.51 లక్షల మంది పిల్లలకు టీకాలు

☛ ఈనెల 30లోగా లక్ష్యం పూర్తి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పిల్లల్లో తట్టు, రుబెల్లా నివారణకు ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ నరసింహులు అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరులోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని 10.54 లక్షల మంది చిన్నారుల్లో ఇప్పటి వరకు 8.51లక్షల మందికి టీకాలు వేశామన్నారు. ఈ నెల30 లోగా లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. తల్లిదండ్రులు 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు తమ పిల్లలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి తప్పక టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు అఖిలేష్, శివ, ప్రధానోపాధ్యాయులు జాన్‌మోహన్, శరణప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థికి టీకా వేస్తున్న డీఎంహెచ్‌వో నరసింహులు

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

గాజులపల్లె ఆర్.ఎస్. (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం గాజులపల్లె ఆర్.ఎస్.లో సోమవారం అర్ధరాత్రి తర్వాత సుమారు 50 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి రైలు ప్రమాదంలో మృతిచెందారు. ఇతని తల, శరీర భాగాలు వేరయ్యాయి. గ్రామంలోని రైల్వేగేటు నుంచి స్టేషన్ మధ్యలోని పట్టాల పక్కన మృతదేహాన్ని మంగళవారం ఉదయం కనుగొన్నారు. ఇతను అర్ధరాత్రి తర్వాత ఆత్మహత్యకు పాల్పడ్డారా? ప్రమాదానికి గురయ్యారా? అనేది తెలియాల్సి ఉంది. ఎర్రటిరంగున్న లుంగీ, గోధుమరంగు కలిగి చిన్నగీతలున్న చొక్కాను ధరించి ఉన్నట్లుగా నంద్యాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రాము తెలిపారు. వివరాలు తెలిసిన వారు నంద్యాల రైల్వేస్టేషన్‌లో సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఎన్నికల విధులకు వచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

నంద్యాల నేర విభాగం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఉమా మహేశ్వరరావు (37) గుండెపోటుతో మృతి చెందారు. ఉప ఎన్నికల విధుల కోసం ఆయన కర్నూలు జిల్లా నంద్యాలకు వచ్చారు. మంగళవారం ఉదయం గుండె నొప్పిగా ఉందని తోటి సిబ్బందికి చెప్పడంతో ఆయన్ని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. ఈ మేరకు మృతదేహాన్ని వినుకొండకు తరలించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో

☛ యువకుడి దుర్మరణం ☛ పరారీలో ఆటో డ్రైవరు



ప్రమాదానికి గురైన ద్విచక్రవాహనం

ఆస్పరి, న్యూస్‌టుడే : ఓ పని నిమిత్తం గ్రామం నుంచి యువకుడు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ఆటో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ముత్తుకూరు-బిల్లేకల్లు మార్గంలో జరిగింది. ముత్తుకూరు గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ (23), జోగి రామచంద్రప్ప కలసి ద్విచక్రవాహనంపై మంగళవారం రాత్రి బిల్లేకల్లు వస్తున్నారు. ఆస్పరి నుంచి అల్లారుదిన్నెకు ఆటో వెళుతోంది. ముత్తుకూరు-బిల్లేకల్లు మార్గంలో ఆటో వేగంగా వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో వాహనాన్ని నడుపుతున్న రాజేంద్రప్రసాద్ అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో రామచంద్రప్ప తీవ్రంగా గాయపడ్డారు. ఆటో సైతం బోల్తా పడి అందులో ఉన్న నాగవేణి, దిబ్బనకల్లు రంగన్న, బసవరాజు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఆస్పరి ఎస్సై వెంకటరమణ తన సిబ్బందితో కలసి అక్కడికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవరు పరారయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పేర్కొన్నారు.



మృతి చెందిన రాజేంద్రప్రసాద్



తీవ్రంగా గాయపడ్డ నాగవేణి

ఒక్కగానొక్క కొడుకును కోల్పోయి..

మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన లింగమూర్తి, లక్ష్మీదేవి దంపతుల ఒక్కగానొక్క కొడుకు రాజేంద్రప్రసాద్. ఇతను డిగ్రీ వరకు చదువుకొని బెంగళూరులోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. ఇటీవల పని నిమిత్తం గ్రామానికి వచ్చారు. మంగళవారం రాత్రి మోటారుసైకిల్‌పై బిల్లేకల్లు వస్తుండగా ఆటో ఢీకొనడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. చెట్టంత కొడుకు నేలరాలాడంటూ విలపించారు. వారిని చూసి గ్రామస్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

విధి మారని వీధి వ్యాపారి



ఎమ్మిగనూరు పట్టణంలో రహదారిపై వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారులు

పట్టణం	2009లో సర్వే	ప్రస్తుత సర్వే	గర్తించింది	ఇచ్చిన కార్డులు
ఎమ్మిగనూరు	1227	453	441	12
ఆదోని	1656	559	302	257
ఆళ్లగడ్డ	583	78	46	32
ఆత్మకూరు	329	120	92	28
బనగానపల్లె	219	0	0	0
డోన్	1293	548	189	359
గూడూరు	330	178	107	71
కర్నూలు	4765	1503	651	852
నందికొట్కూరు	615	916	113	26
నంద్యాల	2967	453	682	234
మొత్తం	14,034	4550	2623	1871

- బతుకు బరువై.. జీవనభద్రత కరవై
- ఎవరికీ పట్టని వీధి వ్యాపారులు
- గుర్తింపు కార్డుల పంపిణీలో జాప్యం
- మూడేళ్లు గడిచినా పూర్తవని సర్వే!

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పేరుకు వ్యాపారులైనా ఏ పూటకు ఆ పూట గడవడమే గగనమైన పరిస్థితి వీధి వ్యాపారులది. తమ విధి ఎప్పుడు బాగుపడుతుందా అని ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. రోజంతా రహదారులపై నిలిచి అరకొర అమ్మకాలతో కష్టపడుతున్న వారిని ఆదుకునేందుకు తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే ద్వారా వీరిని గుర్తించి వ్యాపారానికి ప్రత్యేక స్థలాలు, గుర్తింపు కార్డులు, రుణ సదుపాయం వంటి వసతులు కల్పించాలని పేర్కొంది. అయితే మూడేళ్లు గడిచినా యంత్రాంగం వాటి ఊసే ఎత్తడం లేదు. దీంతో వారు ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. రహదారులపై కూడా వారికి భద్రత కరవు అవుతోంది. దీంతో రోజంతా కష్టపడ్డా బొటాబొటి ఆదాయంతో కుటుంబం గడవడం తప్ప ఏమీ మిగలడం లేదు. జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసి జీవనమే భారమైన వారిని ఆదుకోవాలి.

అమలుకు నోచుకోని జీవో 481

పురపాలక, నగర, కార్పొరేషన్‌లలోని వీధి వ్యాపారుల కోసం ప్రభుత్వం జీవో 481 విడుదల చేసింది. ఇందులో పేర్కొన్న నిబంధనల ప్రకారం వారి వ్యాపారానికి స్థలం కేటాయించాలి. ప్రభుత్వం గుర్తించిన వీధుల్లో బండ్లు పెట్టుకునేందుకు, నీడనిచ్చే షెడ్ల వంటివి నిర్మించాలి. పది మందిని కలిపి ఒక బృందం(గ్రూప్)గా చేసి రుణాలు అందించాలి. పురపాలక అధికారులు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి.

30వేలకుపైగా...

జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో వీధులు, ప్రధాన రహదార్లపై, ముఖ్యమైన ప్రదేశాలు, పుట్‌పాత్‌లపైనా 32 వేల కుటుంబాలు చిరు వ్యాపారాలు చేసుకుంటున్నాయి. ఇలా దాదాపుగా లక్ష మందికిపైగానే వీధి వ్యాపారంపై



నీడలేక చెట్టునీడే వీరికి ఆసరా..

ఆధారపడినట్లు సమాచారం. అయితే 2009లో జరిపిన సర్వేలో జిల్లాలో కేవలం మూడువేల మంది ఉన్నట్లు గుర్తించారు. మెప్మా అధికారులు క్షేత్రస్థాయిలో తిరగకుండానే పైపై సర్వేలతో ఈ సంఖ్య తేల్చినట్లు విమర్శలున్నాయి. కొద్దిమందికి వ్యాపార గుర్తింపు కార్డుల పంపిణీ చేసి వదిలేశారు. దీంతో సర్వే, గుర్తింపు కార్డుల పంపిణీ అలక్ష్యానికి గురైంది.

రద్దీ ఇబ్బందులు...

కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, ఆత్మకూరు, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ పట్టణాల్లో ప్రత్యేక స్థలాలు లేక వీధి వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రహదార్ల, పుట్‌పాత్, కూడళ్లలో బండ్లు పెట్టుకొంటున్నారు. దీంతో రద్దీ పెరుగుతోందని పోలీసులు వారిని వారిస్తున్నారు. వాహనదారులకు సైతం ట్రాఫిక్ సమస్య కలుగుతోంది. ప్రత్యేక స్థలాలు, గుర్తింపు కార్డులు, రుణ వసతి కల్పిస్తే వారికి ఈ అగచాట్లు తప్పుతాయి.

ప్రైవేటు అప్పులతో వడ్డీ భారం..

వీధి వ్యాపారులు పెట్టుబడి డబ్బు లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వారు నూటికి రూ. 5పైగా వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. దీంతో సరకు కొనుగోలు చేసి రోజంతా కష్టపడి అమ్మితే వచ్చిన ఆదాయంలో అప్పు, వడ్డీ చెల్లించగా వీరికి మిగిలేది అరకొరే. నిత్యం జిల్లాలో వారు ఇలా రూ. 2 కోట్లకు పైగా అప్పులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ఎంత కష్టపడ్డా ఫలితం దక్కని తీరుగా వీరి బతుకులుగా మారాయి.

సర్వేలు చేశామంటున్న అధికారులు

ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున దీనిపై ఎలాంటి విషయాలు వెల్లడించలేమని జిల్లా మెప్మా అధికారులు అంటున్నారు. వీధి వ్యాపారుల ఇబ్బందులపై న్యూస్‌టుడే ఫోన్ ద్వారా వారిని వివరణ కోరగా పైసమాధానం ఇచ్చారు. అయితే కింది స్థాయి సిబ్బంది మాత్రం సర్వే, గుర్తింపు కార్డుల పంపిణీ, బ్యాంకు రుణాలు, ఇతర పనులు పూర్తి కావాల్సి ఉందని చెప్పడం గమనార్హం.

రెండు సార్లు తిరిగి వచ్చాం...

-మహదేవ్, ఎమ్మిగనూరు



పట్టణంలో 12 ఏళ్లుగా రహదారి పక్కన వ్యాపారం చేసుకొంటున్నా. పెట్టుబడి డబ్బు లేక అప్పులతో సరకు తెచ్చుకొంటా. సాయంత్రం కాగానే వచ్చిన మొత్తంలో అప్పు, వడ్డీ చెల్లించగా మిగిలిన దాంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నా. ఇన్నేళ్లుగా వ్యాపారం చేస్తున్నా నిత్యం ఇవే ఇబ్బందులు. ప్రభుత్వం రుణాలు అందిస్తే బాగుంటుంది.

గుర్తింపు కార్డులు ఇవ్వలేదు

- ఈరమ్మ, గుడేకల్లు



రహదారులపై బండ్లు పెట్టుకుంటే ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని పురపాలక, పోలీసు సిబ్బంది వచ్చి తిప్పి పంపుతున్నారు. చెప్పినట్లు వినకపోతే ఇబ్బందులు పడతారని హెచ్చరికలు జారీ చేస్తారు. ప్రతి రోజు ఇదే పరిస్థితి. గుర్తింపు కార్డుల కోసం రెండు సార్లు అధికారులను సంప్రదించినా ఫలితం లేదు. కార్డులు ఉంటే మాకు కొంత భద్రత ఉంటుంది.

ప్రభుత్వం ఆదుకోవాలి -నరసన్న, ఎమ్మిగనూరు



రహదారిపై బండి పెట్టుకొని పండ్లు అమ్ముకుంటున్నా. దశాబ్ద కాలంగా నాకు ఇదే జీవనాధారం. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు పైసా సాయం అందలేదు. సరకు కొనుగోలుకు రోజు అప్పు చేయాల్సిందే. రాయితీ రుణాలు ఇచ్చి సర్కారు ఆదుకోవాలి.

ఉద్యోగులకు తపాలా బ్యాలెట్‌కు అవకాశం

★ నంద్యాల అసెంబ్లీలో 7వేలకు పైగా ఇతర ప్రాంత ఓటర్లు

నంద్యాల (నందికొట్కూరు, గడివేముల), న్యూస్‌టుడే : నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు తపాలా బ్యాలెట్ అందుబాటులో లేదని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగులు తమ ఓటును ఎక్కడి నుంచైనా వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ వారికి కల్పించిన హక్కు. ఇలాంటి సదుపాయాన్ని ఈ ఎన్నికల్లో ఏర్పాటు చేయలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో, గోస్పాడు మండలాల్లో నివాసం ఉంటున్న ఉద్యోగులు ఇతర మండలాల్లోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ప్రతి శాఖలో బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేయడంతో విధులకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలకే పాఠశాలలకు వెళ్లి వేలిముద్ర వేయాల్సి ఉంది. ఉద్యోగులు 9.30 గంటలకు తమ తమ కార్యాలయాలకు చేరుకుని వేలి ముద్ర వేయాల్సి ఉంటుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికల సందర్భంగా నంద్యాల, గోస్పాడు రెండు ప్రాంతాల్లో సెలవు ప్రకటించారు. ఈ రెండు ప్రాంతాల్లో నివాసమున్న ఉద్యోగులు చుట్టుపక్కల ప్రాంతాలైన గడివేముల, మిడుతూరు, నందికొట్కూరు, వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లి, బండిఆత్మకూరు, మహానంది, శిరివెళ్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి, పాణ్యం, ఉయ్యాలవాడ, బనగానపల్లి మండలాల్లో పని చేస్తున్నారు. వీరంతా ఓటు వేయాలంటే విధులకు సెలవు పెట్టాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వారందరికీ జిల్లా సర్వోన్నతాధికారి సత్యనారాయణ ఊరట కల్పించారు. నంద్యాల అసెంబ్లీ పరిధిలో నివాసముంటున్న ఉద్యోగ ఓటర్లు ఓటు వినియోగించుకునేందుకు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. వేతనంతో కూడిన సెలవు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ముగిసిన క్లస్టర్ స్థాయి క్రీడాపోటీలు

★ ప్రాంతీయ పోటీలకు ప్రతిభావంతుల ఎంపిక

బనవాసి ఫారం(ఎమ్మిగనూరు), న్యూస్‌టుడే: ఎమ్మిగనూరులోని బనవాసిఫారం నవోదయ పాఠశాలలో నిర్వహించిన క్లస్టరు స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ఖోఖో, కబడ్డీ, చదరంగంలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రాంతీయ స్థాయి(రీజనల్ లెవల్) పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఎంపికవని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా మరింత సాధన చేసి తరువాత జరిగే పోటీలకు సన్నద్ధమవ్వాలన్నారు. ప్రస్తుతం ఎంపిక క్రీడాకారులు జాతీయ స్థాయికి వెళ్లేలా సాధన చేసి రాణించాలన్నారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



చదరంగం ఆడుతున్న విద్యార్థులు



ఖోఖోలో తలపడుతున్న జట్లు

ఎన్నికల సంఘం నుంచి తాఖీదులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక ప్రక్రియలో ఎంసీఎంసీ కమిటీ నిబంధనలు అతిక్రమించిన తెదేపా, వైకాపా అభ్యర్థులకు, రెండు పత్రికలకు జిల్లా ఎన్నికల అధికారి, ఎంసీఎంసీ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ మంగళవారం తాఖీదులు జారీ చేశారు. ''ఏం చేశావని ఓటేయాలి బాబు?'' అని ఈనెల 21న సాక్షి ప్రధాన పత్రికలో కథనం ప్రచురితమయిన సంగతి విదితమే. ఈ కథనం ఓటర్లను ప్రభావితం చేసేలా ఉండటాన్ని ఎంసీఎంసీ కమిటీ గుర్తించగా సాక్షి పత్రిక యాజమాన్యానికి జిల్లా ఎన్నికల అధికారి తాఖీదులు జారీ చేశారు. ''జగన్‌ను నమ్మితే నెత్తిన టోపీ'' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రధాన పత్రికలో ఈనెల 21న కథనం ప్రచురితమయ్యింది. ఈ కథనంపై వివరణ కోరుతూ ఆంధ్రజ్యోతి పత్రిక యాజమాన్యానికి తాఖీదులు జారీ చేశారు.

★ సూర్య దినపత్రికలో జగన్ అవకాశవాది అనే కథనం ప్రచురితం కావడం, అవకాశవాది జగన్... మాయమాటలు నమ్మకండి అని ఆంధ్రప్రభ పత్రికలో కథనాలు ప్రచురితం కావడంతో ఈ రెండు కథనాలను పెయిడ్ న్యూస్‌గా ఎందుకు పరిగణించరాదని కోరుతూ తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి జిల్లా ఎన్నికల అధికారి తాఖీదులు జారీచేశారు.

★ ఈనెల 10న సాక్షి ప్రధాన పత్రికలో నంద్యాల జిల్లా... ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తా.. అనే కథనం, ఈనెల 11న సాక్షి ప్రధాన పత్రికలో నీరాజనం అనే కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ రెండు కథనాలను ఎందుకు పెయిడ్ న్యూస్‌గా పరిగణించరాదని వైకాపా అభ్యర్థి శిల్పా చంద్రమోహన్ రెడ్డికి జిల్లా ఎన్నికల అధికారి తాఖీదులు జారీ చేశారు.

నేడు శ్రీశైలంలో హుండీ లెక్కింపు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు జరగనుంది. శ్రావణమాసం ముగియడంతో హుండీ లెక్కింపులో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' - 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' - 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- వ్యవధి: ఏడాది.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్ల వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు
- చివరి తేదీ: **2 సెప్టెంబరు**
- వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 32.
- రిజిస్ట్రార్ - 1.
- సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- జూనియర్ ఇంజినీర్ - 3.
- స్టాఫ్ నర్స్ - 4
- జూనియర్ టెక్నీషియన్ - 12.
- జూనియర్ అసిస్టెంట్ - 10.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 15116
- జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- పట్వారీ - 140
- లీగల్ అసిస్టెంట్ - 13
- స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ప్రైమరీ టీచర్ - 4366
- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- డ్రాయింగ్ టీచర్ - 295
- డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- మ్యూజిక్ టీచర్ - 46
- దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.
- చివరి తేదీ: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005
- వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 16
- టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 36
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీజీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- చివరి తేదీ: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు


హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ అగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
- హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: *29 సెప్టెంబరు*

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- చివరి తేదీ: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- సీట్ల సంఖ్య: 23.
- అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

హాయ్! బుజ్జీ!!

> అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది
>
> - అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!


టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- **జి. వెంకట రమణ,** తూర్పునాయుడుపాలెం

టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- **పి. నారాయణ,** అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరపున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Parteలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

చుక్కలు కలపండి



పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

బొమ్మలో ఉన్నవే



బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

జవాబులు: బొమ్మలో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: పదవీ విరమణ సమయంలో అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకొనే ఉత్తర్వు ఇవ్వడంపై రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ జిల్లా పరిషత్ ప్రధాన కార్యదర్శి షరీఫ్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో అనేక పర్యాయాలు ప్రాతినిధ్యం చేయాగా ప్రభుత్వం స్పందించిందని, 2010 తరువాత పదవి వీరమణ పొందిన ఉపాధ్యాయులకు ఈ ఉత్తర్వు వర్తిస్తుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు.

తాగునీటికి ఊరటనిచ్చేలా

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: కర్నూలు నగరవాసుల తాగునీటి ఇబ్బందులకు త్వరలో ఎంతోకొంత ఉపశమనం లభించనుంది. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రయత్నాలు ఫలించి తుంగభద్ర జలాశయం నుంచి రోజుకు 500 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈ క్రమంలో ఎగువ రాష్ట్రం నుంచి ఎల్లెల్సీ ద్వారా ప్రవహిస్తున్న నీరు జిల్లాలోకి ప్రవేశించాయి. మరో మూడురోజుల్లో ఈ జలాలు నగరవాసుల తాగునీటి ఇక్కట్లను తీర్చనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఎల్లెల్సీ ద్వారా వస్తున్న ఈ నీటిని తొలుత గాజులదిన్నె జలాశయంలో నిల్వచేసి అవసరానికి అనుగుణంగా పొదుపుగా వీటిని వాడుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతానికి కాల్వలో 350 క్యూసెక్కుల చొప్పున నీరు అందుబాటులోకి వస్తుందని ప్రస్తుత సమయంలో ఇది ఎంతో ఉపయుక్తమని వారు అభిప్రాయపడుతున్నారు.



ఆలూరు నియోజకవర్గంలో ప్రవహిస్తున్న తుంగభద్ర జలాలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** టమోట కోకోనట్ సూప్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) –** క్యాబేజి చట్నీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** ఆలూ పన్నీర్ బైట్స్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) –** జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ –** చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ –** సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, **మ.2.30: చోటా షెఫ్ –** చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.3.00: పదండి విందుకు –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్లిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **గోలిమార్,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

జీవన ఎరువులతో ప్రయోజనాలు

నేలలో ఉన్న పోషకాలను మొక్కలకు అందించేందుకు దోహదపడే వాటిని జీవన ఎరువులు అంటారని కొత్తచెరువు వ్యవసాయ అధికారి సతీష్‌బాబు తెలిపారు.

జీవన ఎరువుల్లో నేలకు, పంటలకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు ఉంటాయి. ఈ సహజ ఎరువులను ఉపయోగించడం సులువు. కాలుష్యం ఉండదు. పంటకు, భూమికి ఎలాంటి హాని కలిగించవు. సేంద్రియ ఎరువుల కొరత, రసాయన ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో జీవన ఎరువుల ప్రాధాన్యం రోజు రోజుకు పెరుగుతోంది. జీవన ఎరువుల వాడకంతో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతాయి. దీంతో నేల ఆరోగ్యం, పంట దిగుబడి, నాణ్యత అధికమవుతాయి.

జీవన ఎరువులు – రకాలు: జీవన ఎరువులు రెండు రకాలు. నత్రజనిని స్థిరీకరించేవి. భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెచ్చేవి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు, ఆల్గే, అజోల్లాలు నత్రజనిని అందించే వాటిలో ప్రధానమైనవి. వీటిని వరి, వేరుసెనగ, పప్పుజాతి పంటల్లో ఉపయోగించడం వల్ల 30శాతం రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. భాస్వరాన్ని అందించడానికి ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజా జీవన ఎరువులు పనిచేస్తాయి. మైకోరైజా రకాలు నేలలో స్థిరంగా ఉండే భాస్వరాన్ని మొక్కల వేర్లకు అందిస్తాయి. సూక్ష్మజీవులు, శిలీంద్రాలు భాస్వరాన్ని కరిగించి, మొక్కలకు ఈ పోషకాన్ని అందుబాటులోకి తీసుకువస్తాయి. జీవన ఎరువులను అన్ని రకాల నేలలకు ఉపయోగించవచ్చు.



అజోల్లా

పంట నాణ్యత, రుచి కూడా పెరుగుతుంది. నత్రజని, భాస్వరం జీవన ఎరువుల వినియోగంతో అధిక ప్రయోజనం ఉంటుంది. నీలి ఆకుపచ్చనాచు నాలుగు కిలోలు, 100 కిలోల అజోల్లాను ఎకరా వరి పొలంలో నేరుగా వెదజల్లాలి. ఇవి చేలో వృద్ధి చెంది, పంటకు అవసరమైన నత్రజనిని అందిస్తాయి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు కల్చరును విత్తనశుద్ధికి, సేంద్రియ ఎరువులో కలుపుకుని దుక్కిలో వెదజల్లాలి. భాస్వరపు జీవన ఎరువులైన ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజాలను రెండు కిలోల చొప్పున పశువుల ఎరువులో కలిపి చల్లితే మొక్కకు అవసరమైనపుడు, భాస్వరం అంది రోగకారకాల ప్రవేశాన్ని నిరోధిస్తుంది.

జీవన ఎరువుల ఉపయోగంలో జాగ్రత్తలు: జీవన ఎరువులను వేడి, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉంచాలి. రసాయక ఎరువులు, పురుగు మందులతో కలిపి వాడకూడదు. విత్తనశుద్ధి చేయాలనుకుంటే.. మొదట శిలీంద్ర నాశనులతో శుద్ధిచేసిన 24 గంటల తరువాత విత్తనానికి జీవన ఎరువులను పట్టించాలి. జీవన ఎరువుల ప్యాకెట్లపై ముద్రించిన గడువు లోపు వాటిని వినియోగించాలి. గడువు దాటిని జీవన ఎరువులను ఉపయోగించకూడదు.

– న్యూస్‌టుడే, కొత్తచెరువు

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

★ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

★ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రాములు భాస్వరం, 125 గ్రాములు పొటాష్ వేసుకోవచ్చు.

చవితి వేడుక.. సాంస్కృతిక వేదిక

◆ ఊపందుకున్న మండపాల ఏర్పాటు ◆ భద్రతా ప్రమాణాలు పాటించాలంటున్న అధికారులు


న్యూస్‌టుడే, కర్నూలు
సాంస్కృతికం, గాయత్రీ ఎస్టేట్

భక్తులు ఎదురు చూస్తున్న వినాయ చవితి పండుగ రానే వచ్చేస్తోంది. ఉత్సాహంగా ఉల్లాసంగా భక్తులు ఊరూరా వాడవాడలా గణనాథుని ప్రతిమలను ఏర్పాటుచేసి నిత్యపూజలు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. వినాయక ప్రతిమల ఏర్పాటు చేసేందుకు మంటపాలను నిర్మించి వినూత్నంగా అలంకరించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే జిల్లా అంతటా వినాయక ఉత్సవ సమితి భక్తుల సందడి మొదలైంది. ఈమేరకు పోలీసు అధికారులు, విద్యుత్తు శాఖాధికారులు, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి విగ్రహ నిర్వాహకులకు సూచనలిస్తున్నారు. ఈనెల 25న వినాయక చవితి రోజున మొదలయ్యే వేడుకలు సెప్టెంబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో తీసుకోవలసి భద్రత ప్రమాణాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

◆ రాష్ట్రంలో వినాయక చవితిని ఘనంగా నిర్వహించడంలో కర్నూలు మొదటి స్థానంలో ఉంది. జిల్లా అంతటా దాదాపు నాలుగు వేల పైచిలుకు విగ్రహాలు ఏర్పాటుచేస్తే ఒక్క కర్నూలు నగరంలోనే 1400 పైగా విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు.



నగరంలో విద్యుత్తు తీగలకు ఆనుకొని ప్రమాదకరంగా మండపం ఏర్పాటు



పోలీస్ శాఖ విగ్రహ నిర్వాహకులకు ఇవ్వనున్న పాయింట్ బుక్

ఆధ్యాత్మిక ప్రశాంతత అవసరం

- ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మండపాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
- ఉత్సవాల నిర్వహణ ప్రజలకు, భక్తులకు ఇబ్బందిగా మారకూడదు.
- రాత్రుళ్లు పెద్దపెద్ద శబ్దాలతో మైకులు పెట్టి స్థానికులను ఇబ్బంది పెట్టకూడదు.
- మండలపాల వద్ద పరిశుభ్రత పాటించాలి. భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి.

మండపాల నిర్మాణంలో జాగ్రత్తలు ఇలా..

- మండపాలను విశాలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలి. వాటి చుట్టూ ఖాళీ స్థలం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- తడికెలతో కాకుండా ఆస్‌బెస్టాస్ రేకులతో నిర్మించుకోవడం శ్రేయస్కరం. వర్షానికి విగ్రహాలకు రక్షణగా ఉంటుంది.
- విద్యుత్తు నియంత్రికలు ఉన్నచోట మండపాలను ఏర్పాటు చేయకూడదు.
- విగ్రహాల దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూపద్ధతి పాటించేలా ఏర్పాటు చేసుకోవాలి.
- ◆ పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్లు వంటి పేలుడు పదార్థాలను మండపాల వద్ద ఉంచకూడదు.
- ◆ వేదికల వద్ద 24 గంటలు ఒక వలంటీర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా రాత్రుళ్లు ఎవరో ఒకరు మేలుకొని ఉండాలి.
- ◆ మండపాల వద్ద సరిపడా ఇసుక, నీరు, అగ్ని నిరోధక పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలి.

ఉత్సవ సమితులు పాటించాల్సినవి

- ◆ గణనాథుని భగవంతుని ప్రతిరూపంగానే భావించి ఆ రూపం చెడకుండా విగ్రహాలు ఏర్పాటు చేయాలి. సినిమాల్లోని పాత్రలు, రూపాలు వచ్చే విభిన్న రకాల ప్రతిమలను ఏర్పాటు చేయకూడదు.
- ◆ పోటీపడి భారీ గణనాథులను కాకుండా తక్కువ ఎత్తు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.
- ◆ రోజూ ఉదయం 8 గంటలకు, రాత్రి 8 గంటలకు మహా మంగళహారతి నిర్వహించాలి.
- ◆ రోజూ రాత్రి సామూహిక పూజలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, భజనలు, ఏర్పాటు చేయాలి.
- ◆ పిల్లలు, మహిళలకు వివిధ రకాలు పోటీలు నిర్వహించాలి.
- ◆ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ముఖ్యంగా పోలీసులతో కలిసి మెలసిఉండాలి.
- ◆ మండపాల వద్ద అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు తారసపడితే పోలీసులకు, ఉత్సవ సమితి వారికి సమాచారం ఇవ్వాలి.
- ◆ మండపాల సమీపంలో వాహనాలను పార్కింగ్ చేయకూడదు.

సేవలకు విద్యుత్తు శాఖ సిద్ధం

- టీఎన్ ప్రసాద్, రంగస్వామి, ఏడీఈలు



వినాయక మండపాలకు విద్యుత్తు సౌకర్యం కోసం తగినంత రుసుం చెల్లించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. నాసిరకం సిల్క్ వైర్లు వాడకూడదు. విద్యుత్తు తీగల కింద మండపాలు లేకుండా చూసుకోవాలి. ఏవైనా విద్యుత్తు సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేయాలి. వృథా చేయకుండా అవసరం మేరకే విద్యుత్తును వాడుకోవాలి. ఆన్ ఆఫ్ కంట్రోల్ పెట్టుకోవాలి. నేరుగా కనెక్షన్ తీసుకోకూడదు. భారీ విగ్రహాలను మండపాల వద్దకు తీసుకొచ్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మాకు సమాచారం ఇస్తే సరఫరా నిలిపేసి విగ్రహం మండపంలో ఏర్పాటు చేసుకొనేందుకు సహకరిస్తాం.

అసాంఘిక చర్యలకు దూరం

- డా. నాగఫణిశాస్త్రి, ఉత్సవ కేంద్ర సమితి



విగ్రహాలు ఏర్పాటు చేసుకొనే వారు కేంద్ర సమితి కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకొని పరిచయ పత్రం పొందాలి. అనుమతి పొందటంతో స్థానిక కమిటీలకు సమస్యలు వచ్చినప్పుడు ఉత్సవ సమితి ప్రతినిధులు వాటిని పరిష్కరిస్తారు. మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మామిడాకులు, అరటి తోరణాలతో మండపాలను అలంకరించాలి. మంటపాల వద్ద మద్యం తాగటం, జూదం ఆడటం వంటి అసాంఘిక చర్యలకు పాల్పడకూడదు. అలాచేస్తే పోలీసు చర్యలకు బాధ్యులు అవుతారు. నిర్వాహకులు, వలంటీర్లు మంటపాల వద్ద ఆధ్యాత్మిక భావన పెంపొందేలా మసలుకోవాలి. స్థానిక సమితులకు ఏ వైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే కేంద్ర సమితి ప్రతినిధులకు తెలియజేస్తే వెంటనే వారు పరిష్కారం చూపుతారు.

భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యం

- భూపాల్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి



అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యుత్ వినియోగం, వెదురు మంటపాల్లో ప్రతిమల ముందు దీపాలు వెలిగించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. గణేష్ మహోత్స కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాగ్రత్తలపై సూచలిచ్చాం. మరోసారి విగ్రహ నిర్వాహకులతో సమావేశమైన సందర్భంలో సూచనలిచ్చి అప్రమత్తం చేస్తాం.

పోలీసు స్టేషన్‌లో అనుమతి పొందాలి

- రమణమూర్తి, కర్నూలు డీఎస్పీ



విగ్రహ నిర్వాహకులు ముందస్తుగా పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా సమాచారం ఇచ్చి అనుమతి పొందాలి. తాము ఇచ్చే సూచనలతో కూడిన పాయింట్ పుస్తకం పొందాలి. ప్రత్యామ్నాయ మార్గంలేని చోట వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా మంటపం నిర్మించుకొని సహకరించాలి. స్థానికులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దు. ప్రతి విగ్రహాన్ని నిత్యం గస్తీ పోలీసులు విధిగా సందర్శించి సంతకం చేసేందుకు పాయింట్ పుస్తకాలు ఏర్పాటు చేస్తున్నాం. విగ్రహ నిర్వాహకులు, ప్రజలు పోలీసు నిబంధనలు పాటించి సహకరించాలి.

28 నుంచి ప్రజాసాధికార నమోదు కేంద్రాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజాసాధికార గణనకు ఏర్పాట్లు చేయనున్నారు. గతంలో నమోదుకాగా మిగిలిపోయిన వారి కోసం మరోమారు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతిఒక్కరిని ప్రజాసాధికార గణన పరిధిలోకి తీసుకురావాలని భూపరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి అనీల్‌చంద్ర పునీఠ ఆదేశించారు. మంగళవారం విజయవాడ నుంచి రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. 90 శాతం గణన పూర్తయిందని, మిగిలిన వారికి ఈనెల 28 నుంచి తహసీల్దారు కార్యాలయాలు, పురపాలికల్లో కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాలను అన్ని మీసేవా కేంద్రాల ద్వారా తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సర్వే ఏడీ చిన్నయ్య, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, రెవెన్యూ సెక్షన్ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర్లు, త్రినాథ్, ప్రియదర్శిని, భాగ్యలక్ష్మి, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

మహిళా సంరక్షణ చట్టాలు అమలుచేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: మహిళా సంరక్షణ చట్టాలు పక్కగా అమలు చేయాలని ఏఐఎంఎస్ఎస్ (మహిళా సాంస్కృతిక సంఘం) డిమాండు చేసింది. అఖిలభారత మహిళా సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమానికి ఏఐఎంఎస్ఎస్ నాయకురాలు సి.రాధ, సత్యవతి, బి.రాధ, అరుణ, సోమవతి అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళా సంరక్షణకు చట్టాలు ఉన్నా దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలు పక్కగా అమలుచేస్తే మహిళలపై అఘయిత్యాలు ఆగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

ఆర్‌యూలో అవగాహన సదస్సు

కర్నూలు విద్య: రాయలసీమ విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్‌పై మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యను అభ్యసించాలన్నారు. సీనియర్లు, జూనియర్ విద్యార్థులు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఆవరణలో ర్యాగింగ్ జరుగుతున్నట్లు తమదృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. త్వరలో యాంటీ ర్యాగింగ్ కమిటీని నియమిస్తామని హామీ ఇచ్చారు.

పోలింగ్ సరళి పర్యవేక్షణకు ఏర్పాట్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ బుధవారం జరగనుంది. నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. గతంలో ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒకరితో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికకు ఇద్దరిని ఏర్పాటు చేశారు. కేంద్రంలోపల ఒకరు, కేంద్రం బయట మరొకరు వెబ్‌కాస్టింగ్ చేయనున్నారు. వీటిని ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మొత్తం 10 కంప్యూటర్లు ఏర్పాటుచేశారు. పోలింగ్ సరళిని జిల్లా కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ, రెండో జేసీ రామస్వామి, డీఆర్వో గంగాధర్‌గౌడ్ పర్యవేక్షించనున్నారు.



వెబ్‌క్యాస్టింగ్ మానిటరింగ్ కేంద్రం